بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 3 సంచిక 43

వార్షిక చందా 500/-రూ॥

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

25 అక్టోబర్ 2018, 15 సఫర్ 1440 హి.ఖ, 25 ఇఖా 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا
کُلُوۡا مِنۡ طَیِّبٰتِ مَا رَزَقۡنٰکُمۡ
وَاشۡکُرُوۡا لِلّٰہِ اِنۡ کُنۡتُمۡ اِیَّاہُ تَعۡبُدُوۡنَ

**"ఓ విశ్వాసులారా! మేము మీకు ప్రసాదించిన ఆహార పదార్థముల నుండి మంచి వాటినే తినుడు, మీరు అల్లాహ్‌నే ఆరాధించు వారే అయినచో అతనికి కృతజ్ఞతలు తెల్పుడు."** (బఖ్రహ్ : 173)

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఈ ఫిలాతూస్ మసీహ్ ఇబ్నే మరియం నాటి ఫిలాతూస్ కన్న చాలా ఉన్నత లక్షణాలు గల వాడని నిరూపించుకున్నాడు. ఎందుకనగా న్యాయస్థాన విషయంలో అతడు చాలా ధైర్యమును, స్థిరత్వమును ప్రదర్శించెను. పై అధికారుల ఒత్తిడిని అతడు ఏ మాత్రం లెక్కచేయలేదు. అంతేగాకుండా జాతి, ధర్మ భేదాలు కూడ అతనిని ఏ మాత్రం మార్చలేదు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నాపై మోపబడిన వ్యాజ్యము హజ్రత్ ఈసా ఇబ్నే మరియమ్‌పై మోపబడిన వ్యాజ్యము కన్న కఠినమైనది. ఎందుకనగా హజ్రత్ ఈసా పై మోపబడిన వ్యాజ్యము కేవలం ధార్మిక విభేదాల వలన మోపబడినది మాత్రమే. అక్కడి న్యాయమూర్తి ముందు అది చాలా చిన్న విషయం. ఒక విధముగా చెప్పదలచినచో దానికి ఎలాంటి ప్రాముఖ్యత లేదు. కాని నాపై మోపిన వ్యాజ్యము మాత్రము అది హత్యకు సంబంధించినది. ఏ విధముగానైతే మసీహ్‌కు వ్యతిరేకముగా యూద పండితులు సాక్ష్యమిచ్చారో అదే విధముగా కొందరు మౌల్వీలు కూడ నాకు వ్యతిరేకముగా సాక్ష్యమిచ్చుటకు రావలసి యుండును. అందుకోసమే ఇట్టి సాక్ష్యమునిచ్చుటకు అల్లాహ్ తాలా మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీని ఎంచుకున్నాడు. చాలా పొడువాటి వస్త్రములను ధరించి సాక్ష్యమిచ్చుటకు వచ్చెను. ఇతడు కూడ పాల్గొన్నాడు కాని తేడా ఏమిటనగా, అక్కడ మాంత్రికుల నాయకుడికి పిలాతూస్ న్యాయస్థానములో కుర్చీ ఇవ్వడం జరిగింది. ఎందుకనగా యూదుల నాయకులకు రోమ్ ప్రభుత్వం గౌరవార్థం కొరకు కుర్చీని ఇస్తుంది. పైగా వారిలో కొందరు తాత్కాలిక న్యామూర్తులు కూడ గలరు. అందువలనే ఆ మాంత్రిక నాయకుడు న్యాయస్థాన నిబంధనల ప్రకారం న్యాయస్థానములో కుర్చీని పొందినాడు. మసీహ్ ఇబ్నే మరియం ఒక దోషిలాగా న్యాయస్థానంలో నిలబడి ఉన్నాడు. కాని నా వ్యవహారములో అందుకు పూర్తి భిన్నముగా జరిగింది. అనగా శత్రువుల కోరికకు భిన్నముగా కాప్టెన్ డెగ్లాస్ న్యాయస్థానములో పిలాతూస్‌కు బదులుగా న్యాయమూర్తి స్థానములో కూర్చొని నాకు కుర్చీని ఇవ్వడం జరిగింది. ఈ ఫిలాతూస్ మసీహ్ ఇబ్నే మరియం నాటి ఫిలాతూస్ కన్న చాలా ఉన్నత లక్షణాలు గల వాడని నిరూపించుకున్నాడు. ఎందుకనగా న్యాయస్థాన విషయంలో అతడు చాలా ధైర్యమును, స్థిరత్వమును ప్రదర్శించెను. పై అధికారుల ఒత్తిడిని అతడు ఏ మాత్రం లెక్కచేయలేదు. అంతేగాకుండా జాతి, ధర్మ భేదాలు కూడ అతనిని ఏ మాత్రం మార్చలేదు. అతడు న్యాయస్థానములో ఎంతో సహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. వారి నడవడికను జాతి మరియు ధర్మకర్తలకు ఆదర్శమని తెలిపినచో అది సబబుగానే నిలుచును. న్యాయ వ్యవస్థ ఒక క్లిష్ట సమస్య. ఎప్పటి వరకు మానవుడు అన్ని రకాల బాంధవ్యాలను వీడి నిష్కల్మషముగా న్యాయమూర్తి స్థానములో కూర్చోలేడో అప్పటి వరకు సరైన న్యాయం చేయలేడు. కావున మేము ఈ విషయంలో నిజాయితిగా సాక్ష్యమిస్తున్నాము. ఈ ఫిలాతూస్ నిశ్చయముగా తన బాధ్యతలను నెరవేర్చినాడు. కాని మొదటి ఫిలాతూస్ రోమన్ ప్రభుత్వానికి చెందిన వాడైనందున అతడు తన బాధ్యతను సరైన విధముగా నిర్వహించలేదు. అతడి పిరికి తనం మసీహ్‌కు చాలా పెద్ద కష్టాలను కొని తెచ్చినది. ప్రపంచం ఉన్నంత వరకు ఈ తారతమ్యం మన జమాఅత్‌లో ఎల్లప్పుడు చర్చించుకోదగినది. ఏ విధముగానైతే ఈ జమాఅత్ లక్షలలో నుండి కోట్ల సంఖ్యకు చేరునో అదే విధముగా ఈ న్యాయమూర్తిని గూర్చి పొగుడుతూ ఉంటారు. ఈ కార్యము కొరకు అల్లాహ్ తాలా వారిని ఎంచుకోవడం నిజానికి ఇది వారి అదృష్టం. ఇరు పక్షాల వారు న్యాయమూర్తి వద్దకు వచ్చినప్పుడు వారిలో ఒకరు తన జాతికి చెందిన మిష్నరి అయినప్పుడు, మరొకరు వారి జాతిని వ్యతిరేకించు జాతికి చెందిన వ్యక్తి అయినప్పుడు అంతేగాకా పరజాతికి చెందినవాడు తమ జాతికి బద్ధ శత్రువని తెలిసికూడ న్యాయబద్ధముగా వ్యవహరించడం నిజముగా అలాంటి న్యాయమూర్తులకు ఇదొక పరిక్షగానే నిలుచును. కాని ఆ ధైర్యవంతుడైన ఫిలాతూస్ ఎంతో సహసంతో, ఓర్పుతో ఆ పరీక్షను ఎదుర్కొన్నాడు. పైగా అతనికి అజ్ఞాన క్రైస్తవులు వారిని దూషించినట్లుగా భావించిన పదాలను కూడ నా రచనల నుండి చూపడం జరిగింది. అతనిలో ఒక వ్యతిరేక భావంను కల్పించుటకు ప్రయత్నించడం జరిగింది. అయినా కూడ అతని ముఖంలో ఎలాంటి మార్పు పరివర్తనం కనిపించలేదు. ఎందుకనగా అతడు తన విజ్ఞానం ద్వారా వాస్తవాన్ని గ్రహించెను. అతడు ఈ వ్యాజ్యము వెనుక గల అసలైన కారణములను స్వచ్ఛమైన మనస్సుతో తెలుసుకొనుటకు ప్రయత్నించెను. అందుకే అల్లాహ్ తాలా కూడ అతనికి సహకరించెను. అతని హృదయంలో సత్యాన్ని గూర్చిన వాణిని అవతరింపజేసెను. ఫలితముగా అతనికి నిజా నిజాలు తెలిసినవి. ఫలితముగా అతడు చాలా సంతోషమును వ్యక్తపర్చెను. ఎందుకనగా అతనికి న్యాయబద్ధమైన మార్గము కనిపించసాగెను. అతడు కేవలం వాస్తవాన్ని గ్రహించినందుకే నాకు ప్రత్యర్థికి భిన్నముగా కుర్చీని ఏర్పాటు చేసెను.

**(కిస్తియే నూహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 55-56)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (సవరణ తరువాత కిస్తియే నూహ్)

కాని విచారకర మేమనగా, ప్రపంచీకులు దేవుని ఆ నూతనత్వంను ద్వేషించసాగిరి. వారి చేతులలో కేవలం గాథలు తప్ప మరేమియును లేకుండెను. వారి దైవం వారి ఊహాగానాలకు అనుకూలముగా ఉన్నాడు. వారి హృదయాలు దారి తప్పినవి. వారి ధైర్యములు అలసిపోయినవి. వారి కనులపై తెరలున్నవి. ఇతర జాతుల వారు స్వచ్ఛమైన దైవాన్ని కోల్పోయినారు. మానవుని కుమారులను దేవునిగా మలుచుకున్న వారిని గూర్చి ఏమని ప్రస్తావించాలి. అతని నుండి దూరమైన ముసల్మానుల దుస్థితిని చూడుము. సత్యానికి బద్ధ శత్రువులైనారు. సన్మార్గమును ప్రాణ శత్రువుల వలే వ్యతిరేకిస్తున్నారు. ఉదాహరణకు నద్వతుల్ ఉలమ ఇస్లాం కోసం చేసిన వాగ్దానాలు లేదా అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ సంస్థ ఇస్లాం నామముపై ప్రజల ధనమును ప్రోగు చేసుకుంటుంది. వీరందరు ఇస్లాం శ్రేయోభిలాషులా?. వీరందరు సన్మార్గమునకు ప్రాతినిథ్యం వహిస్తున్నారా?. ఇస్లాం ఎన్ని రకాలుగా అణిచి వేయబడినదో వారికి గుర్తుందా?. మరల సజీవ పర్చుటకు దేవుని సాంప్రదాయమును గూర్చి వారికి ఏమైన తెలుసునా?. నేను తెలుపు సత్యమేమనగా, ఒకవేళ నేను అవతరించనిచో వారు ఇస్లాం శ్రేయస్సు కోసం చేసిన వాగ్దానములన్నియు అంగీకరించబడేవి. కాని ఒకవైపు ఇస్లాం శ్రేయస్సు కొరకు పాటుపడుదుమని వాగ్దానములు చేసి ఆ తరువాత ఆకాశం నుండి ఒక నక్షత్రం అవతరించగా వారిని తిరస్కరించుటలో అందరి కన్న ముందు వీరే అడుగులు వేసి నేడు దేవుని పట్టులోకి వీరందరు వచ్చారు. సమయానుకూలముగా నన్ను అవతరింప జేసిన దేవునికి ఇప్పుడు వారేమని సమాధానమిచ్చెదరు. కాని వారికి ఎలాంటి చింతన లేదు. సూర్యుడు ఉదయించి మిట్ట మధ్యానమవుచున్న వారికింకా అర్థ రాత్రి వలే ఉన్నది. దేవుని చెలిమ పొంగిపొర్లుచున్నది. అయినా కూడ వారు ఎడారిలో చిక్కుకొని రోదిస్తున్నారు. అతని ఆకాశ జ్ఞానపు ఒక నదియే ప్రవహిస్తున్నది. కాని వారికి ఈ విషయమును గూర్చి ఎలాంటి సమాచారమే లేదు. అతని సంకేతములు బహిర్గతమవుచున్నవి. కాని వీరికి వాటిని గూర్చి న అవగాహనయే లేదు. అవగాహనలేమియే గాకుండా దేవుని పరంపరతో శత్రుత్వమును ఏర్పర్చు కొనుచున్నారు. వారి హస్తాల మీదుగా కొనసాగుచున్నదే ఇస్లాం ప్రయోజనమా?, ఇస్లాం అభివృద్ధియా?, ఇస్లాం బోధనలా?. ఆది నుండి ప్రవక్తలందరు సాక్ష్యమిచ్చిన దాని పట్ల వీరు తమ విముఖతను ప్రదర్శించి దేవుని సంకల్పమును అడ్డుకొందురా?. అసాధ్యము. పైగా దేవుని ఈ భవిష్యవాణి అతి తొందరలో నిజము కానున్నది. **కతబల్లాహు ల అఘ్లిబన్న అనా వ రుసులి.** (ముజాదిలా: 22) అల్లాహ్ తాలా నేటి నుండి పది సంవత్సరాలకు పూర్వం తన దాసుని సత్య నిదర్శనం కోసం ఆకాశంలో రమజాన్ మాసం నందు సూర్యచంద్రలకు గ్రహణాలు పట్టించి రాత్రింభవళ్ళను ప్రకాశింపజేసి నా కొరకు సాక్ష్యముగా రెండు నిదర్శనములను బహిర్గత మొనర్చినట్లుగా అతడు ప్రవక్తల భవిష్యవాణుల ప్రకారం భూమండలంపై కూడ రెండు నిదర్శనములను బహిర్గతం చేసెను. వాటిలో మొదటి సంకేతమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో పఠించినట్లుగా **వ ఇజల్ ఇషారు ఉత్తిలత్** (తక్వీర్ :5) మరియు హదీస్‌లో చదివినట్లుగా **వల యుత్రకన్నల్ ఖిలాసు ఫలా యుస్అ అలైహ్** దీనిని పూర్తి చేయుటకు హిజాజ్ నేలపై అనగా మక్కా, మదీనాల మార్గ మధ్యలో రైలు ప్రయాణానికి సన్నాహాలు జరుగుచున్నవి. రెండవ సంకేతము ప్లేగ్ వ్యాధి. దీనిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **వ ఇన్ మిన్ ఖర్యతిన్ ఇల్లా నహ్‌ను ముహ్‌లికూహా ఖబల యౌమిల్ ఖియామతి అవ్ ముఅజ్జిబీహా** (బనీ ఇస్రాయిల్: 59). అల్లాహ్ తాలా దేశములో రైలు మార్గాలను కూడ సుగమం చేసినాడు. ప్లేగ్ వ్యాధిని కూడ వ్యాపింపజేశాడు. తద్వారా భూమ్యాకాశములు సాక్షులుగా నిలుచును. అందుకే దేవునితో పోరాడకుము. దేవునితో పోరాడడము మూర్ఖత్వమనబడును. ఇంతకు ముందు అల్లాహ్ తాలా ఆదమ్‌ను ఖలీఫాగా నియమించుచున్నట్లు ప్రకటించగా దేవదూతలు అభ్యంతరమును వ్యక్తపర్చిరి. కాని అల్లాహ్ తాలా వారి అభ్యంతరము వలన తన నిర్ణయాన్ని మార్చుకున్నాడా?. నేడు అల్లాహ్ తాలా రెండవ ఆదమ్‌ను సృష్టించు నప్పుడు కూడ **అరద్‌తు అన్ అస్తఖ్‌లిఫ ఫఖలక్తూ ఆదమ** అని తెలిపెను. అనగా నేను ఖలీఫాను నియమించాలని నిశ్చయించుకున్నాను. అందుకే ఈ ఆదమ్‌ను సృష్టించాను. ఇప్పుడు చెప్పండి మీరు దేవుని అభిప్రాయాన్ని అడ్డుకోగలరా?. ఎందుకు మీరు ఊహాభరిత విషయాల పొట్టును, చీలుకను ప్రవేశ పెట్టుచున్నారు. నమ్మకమైన మార్గమును ఎందుకు అవలంభించడం లేదు?. పరీక్షించబడకుము. దేవుని నిర్ణయమును అడ్డుకొనువారు ఎవరు లేరను విషయమును ఖచ్చితముగా గుర్తుంచుకొనుము. ఇలాంటి పోరాటాలు ధార్మికతతో కూడినవి కావు. ఆ౦ ఒకవేళ ఏదైన సందేహము ఉన్నచో దాని నివృత్తికి నేను తెల్పినట్లు మార్గము గలదు. నేను తెల్పినట్లుగా మానవ జాతిలో నన్ను అనుసరించు ఒక వర్గాన్ని అల్లాహ్ ప్లేగ్ వ్యాధి నుండి రక్షించునని దైవవాణి ద్వారా నేను శుభవార్తను పొంది, దానిని ప్రచురించినట్లుగా, మీరు కూడ మీ జాతి ప్రజల కొరకు, మీ సోదరుల శ్రేయస్సు మీ హృదయములో ఉన్నట్లుగా ప్లేగువ్యాధి నుండి రక్షించబడుదురని దేవుని నుండి విముక్తికి చెందిన సందేశమును పొంది నా వలే మీరు కూడ వార్త ప్రతికలలో ప్రచురించగలరు. తద్వారా దేవుడు మీకు అనుకూలముగానే ఉన్నాడని ప్రజలు విశ్వసించెదరు. ఈ అవకాశము ప్రత్యేకించి క్రైస్తవులకు ఒక సువర్ణావకాశమనబడును. మసీహ్ ద్వారనే విముక్తి లభించునని వారు ఎల్లప్పుడు ప్రచారం చేస్తుంటారు. కావున ఈ కష్ట కాలములో క్రైస్తవులను ప్లేగ్‌వ్యాధి నుండి కాపాడడం కూడ వారి బాధ్యతయే అగును.

ఈ వర్గాలన్నింటిలో అధికముగా స్వీకరించబడిన వర్గమే ఆమోదయోగ్యమైన వర్గమగును. నేడు దేవుడు అందరికి ఒక అవకాశమునిచ్చెను. కావున అనవసరముగా భూమండలంపై వాదోపవాదాలు చేయకుండ తమ ఆమోదయోగ్యతను ఇతరుల కన్న అధికముగా నిరూపించుకోవాలి. ఫలితముగా ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించబడుదురు. వారి సత్యత కూడ నిరూపితమగును. ఇహపరలోకముల మోక్షకుడు మరియమ్మ కుమారుడైనా ఏసు అని ప్రచారము చేయు ఫాద్రిలపై ఈ బాధ్యత అధికముగా గలదు. ఒకవేళ వారు మరియమ్మ కుమారుడైనా ఏసునే ఇహపరలోకములకు అధికారి అని మనస్పూర్తిగా విశ్వసించినచో వారి త్రికరణ సిద్ధాంతము ద్వారా విముక్తి పొందు మార్గమును తప్పక నిరూపించవలెను. తద్వారా ఆంగ్లేయ ప్రభుత్వానికి కూడ చాలా మేలు కలుగును. తమ ధర్మమమే సత్యమని విశ్వసించు బ్రిటీష్ ఇండియా జాతుల వారు కూడ తమ జాతి ప్రజలను వృద్ధి చేసుకోవడం కోసం, ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించుకోవడం కోసం తాము విశ్వసించు దైవం నుండి లేదా దేవుడిని కాకుండా వారు మరేవరినైన తమ ఆరాధ్యుడని భావించినచో ఈ కష్టజీవుల కోసం పైరవి చేయించగలరు, అతని నుండి ఒక ఖచ్చితమైన వాగ్దానమును తీసుకొని మేము ప్రచురించిన విధముగా ప్రకటణ రూపంలో ప్రచురించగలరు. ఈ విధానంలో ప్రజా శ్రేయస్సు గలదు. వారి ధర్మ సత్యతకు సాక్ష్యము లభించును. ఆపై ప్రభుత్వానికి చేయూత నిచ్చినట్లగును. తమ ప్రజలు ప్లేగ్‌వ్యాధి నుండి రక్షించ బడాలని కాకుండా ప్రభుత్వం మరేమి ఆశించును. ఏ విధముగానైన సరే రక్షించబడుటయే ముఖ్యం. చివరిగా గుర్తుంచుకో వలసినదేమనగా పంజాబ్ మరియు భారతదేశములోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న మా జమాఅత్ సభ్యులకు మేము ఈ ప్రకటన ద్వారా టీకాలు వేయించు కోకూడదని తెలుపడం లేదు. ఏ ప్రాంతీయులను టీకాలు వేయించుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి చేస్తుందో ఆ ప్రాంతీయులు తప్పకుండా టీకాలు వేయించుకోవాలి. ప్రభుత్వ ఆదేశాలను తప్పక పాటించాలి. ఏ ప్రాంతీయులను వారి ఇష్టాఇష్టాలకు వదిలివేయునో, ఆ ప్రాంతీయులకు బోధించిన మా బోధనలపై ఒకవేళ వారు పూర్తిగా ఆచరించ లేకపోవుచున్నచో అలాంటి వారు కూడ తప్పకుండా టీకాలు వేయించుకోవాలి. తద్వారా వారు మోసపోకుండా ఉండగలరు, ఆపై దేవుని వాగ్దానం పట్ల ఇతరులకు వారి దుస్థితి వలన అపోహ కలుగుటకు కారకులు కాకుండురు గాకా!. ప్లేగ్‌వ్యాధి నుండి కాపాడబడుటకు ఏ బోధనలను క్రమం తప్పకుండా ఆచరించవలెననే ప్రశ్న ఒకవేళ తలెత్తినచో నేను ఆ బోధనలను సంక్షిప్త రూపంలో కొన్ని పుటలలో ఇక్కడ లిఖిస్తున్నాను.

(9 వ పేజీలో చదువుము.)

# జుమా ప్రసంగము

గత పర్యటన కంటే ముందు నేను బదర్ యుద్ధములో పాల్గొన్న ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల జీవిత చరిత్రను ప్రస్తావించుచుంటిని. నేడు నేను ఆ అంశమునే మరల ప్రారంభించుచున్నాను. నేడు ప్రస్తావించబడునున్న అనుచరులలో ఒకరు హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ రజియల్లాహు అన్హు. హజ్రత్ అమ్మారహ్ రజియల్లాహు అన్హు ద్వితీయ ఉఖ్బా బైఅత్‌లో పాల్గొన్న 70 మంది అనుచరులలో వీరొకరు. వీరి సోదరులు హజ్రత్ అమర్ బిన్ హజమ్, హజ్రత్ ముఅమ్మర్ బిన్ హజమ్ కూడ అనుచరులే. బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సహల్‌ను సర్పము కాటేయగా, అతనిని హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ వద్దకు తీసుకెళ్లండి, వారు మంత్రము చదివినచో అల్లాహ్ తఆలా స్వస్థత కలిగించునని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అందుకు అతడు ఓ రసూలుల్లాహ్! ఇతడు మరణించుటకు సమీపంలో ఉన్నాడని తెలుపగా, వెంటనే అమ్మారహ్ వద్దకు తీసుకెళ్ళండి , అతడు మంత్రిచును, అల్లాహ్ తాలా స్వస్థతను కలిగించునని మరల ఆదేశించిరి.

తబూక్ యుద్ధము సందర్భమున రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ వైపు ప్రయాణించు చుండిరి. మార్గమధ్యలో ఒక చోట వారి (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒంటె ఖస్వా మాయమైపోయెను. దానిని వెతుకుటకు అనుచరులు బయలుదేరిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ కూడ యుండిరి. నేను ముందుగా చెప్పినట్లుగా ద్వితీయ ఉక్బా బైఅత్‌లో పాల్గొనిరి, ఆపై వీరు బదర్ యుద్దంలో కూడ పాల్గొనిరి. అంతకు మించి వీరు హజ్రత్ ఉమ్రూ బిన్ హజమ్‌కు సోదరులు.

హజ్రత్ జియాద్ బిన్ నుఈయామ్ హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్‌తో ఇట్లు ఉల్లేఖించిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. నాలుగు విషయాలు ఇలా గలవు. వీటిని అనుసరించిన వారు ముసల్మానులలో పరిగణించబడుదురు. ఒకవేళ ఎవరైన వీటిలోని ఏ ఒక్కటిని వదిలివేసిన మిగిలిన ఆ మూడు అతనికి ఎలాంటి ప్రయోజనమును చేకూర్చలేవు. హజ్రత్ జియాద్ ఇలా తెల్పిరి. నేను హజ్రత్ అమ్మారహ్‌ను ఇలా ప్రశ్నించితిని. ఆ నాలుగు విషయములు ఏమిటి? అందుకు వారు ఇలా సమాధానమిచ్చిరి. అవి నమాజ్ , జకాత్, రోజా, హజ్.

అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రహస్యము తెలిసినవారు, వారికి పరుపు పరిచేవారు, వారికి పండ్ల పుల్ల ఇచ్చేవారు, పాదరక్షలు సరిదిద్దేవారు. ప్రక్షళనము (వజూ) కొరకు నీళ్లు ఇచ్చేవారు. పైన తెల్పిన అరబి పదాలకు కూడ ఇవే అర్థాములు వచ్చును. వారి పరుపు పరిచేవారు, వారికి వజూ కొరకు నీళ్ళు ఇచ్చేవారు, వారి దంతములుశుభ్రము చేసుకొనుటకు పుల్లను ఇచ్చేవారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నానమాచరించునప్పుడు పరదా పట్టేవారు,

మంచి జీవిత చరిత్ర, మధ్యేమార్గమును అవలంభించుటలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోల్చబడేవారని హజ్రత్ అల్ఖమ ఉల్లేఖించిరి.

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 28 సెప్టెంబర్ 2018 ( 28 తబూఖ్ 1397 హి.షు) తేదీన బైఅతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత పర్యటన కంటే ముందు నేను బదర్ యుద్ధములో పాల్గొన్న ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల జీవిత చరిత్రను ప్రస్తావించుచుంటిని. నేడు నేను ఆ అంశమునే మరల ప్రారంభించుచున్నాను. నేడు ప్రస్తావించబడునున్న అనుచరులలో ఒకరు హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ రజియల్లాహు అన్హు. హజ్రత్ అమ్మారహ్ రజియల్లాహు అన్హు ద్వితీయ ఉఖ్బా బైఅత్‌లో పాల్గొన్న 70 మంది అనుచరులలో వీరొకరు. వీరి సోదరులు హజ్రత్ అమర్ బిన్ హజమ్, హజ్రత్ ముఅమ్మర్ బిన్ హజమ్ కూడ అనుచరులే. బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధముతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మక్కా విజయము రోజున బనూ మాలిక్ బిన్ నజ్జార్ పతాకము వీరి చేతిలో యుండెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అమ్మారహ్ మరియు హజ్రత్ మొహరిజ్ బిన్ నజ్‌లాల మధ్య సోదరభావంను నెలకొల్పిరి. ప్రస్థానం తరువాత వీరిని వారికి సోదరునిగా చేసిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత ఏర్పడిన ధర్మభ్రష్టుల పీడనమునకు విరుద్ధముగా జరిగిన యుద్ధములో కూడ హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి వీరు ఆ యుద్ధములో పాల్గొనిరి. వీరు యమామ యుద్ధములో వీరమరణం పొందిరి. (అస్‌హాబ్ బదర్ లజ్ ఖాజి ముహమ్మద్ సులైమాన్ పుట 182, ప్రచురణ మక్తబ ఇస్లామియా లాహోర్ 2015) వీరి తల్లి పేరు ఖాలిదహ్ బిన్తె అనస్. ( సీరతుస్సహాబ సంపుటి 3, పుట 455, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి) అబూబకర్ బిన్ ముహమ్మద్ ఇట్లనిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సహల్‌ను సర్పము కాటేయగా, అతనిని హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ వద్దకు తీసుకెళ్లండి, వారు మంత్రము చదివినచో అల్లాహ్ తఆలా స్వస్థత కలిగించునని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. అందుకు అతడు ఓ రసూలుల్లాహ్! ఇతడు మరణించుటకు సమీపంలో ఉన్నాడని తెలుపగా, వెంటనే అమ్మారహ్ వద్దకు తీసుకెళ్ళండి , అతడు మంత్రిచును, అల్లాహ్ తాలా స్వస్థతను కలిగించునని మరల ఆదేశించిరి. (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 10, 771) ) నిశ్చయముగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే వారికి మంత్రించడం నేర్పించిరి. దుఆ చేయడం నేర్పించిరి. అంతమాత్రమున ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నవూజ్ బిల్లాహ్ హజ్రత్ అమ్మారహ్ మంత్రమునకు ఆధారపడి ఉన్నారని, లేదా వారు (స) మంత్రించలేరని దీని అర్థం కాదు. వాస్తవమేమనగా కొన్ని పనులకు కొందరిని నియమించడం జరిగింది. వారికి గల అద్భుత శక్తులకు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభములే కారణం. సీరత్ ఇబ్నే హష్షామ్‌లో ఈ విధముగా వ్రాయబడింది. మస్జిదే నబ్వీకి కొందరు దాంభికులు వస్తుండేవారు. ముసల్మానుల

సంభాషణలు విని ఆ తరువాత వారిని హేళన చేసేవారు. వారి ధర్మమును గూర్చి హాస్యస్పదముగా ముచ్చటించుకునేవారు. కొన్ని సందర్భాలలో వారి ముందే హేళన చేసేవారు. ఒక రోజు కొందరు దాంభికులు మస్జిద్ నబ్వీవద్ద ప్రోగైనారు. వారు పరస్పరం ముచ్చటించుకోవడంను రసూలేకరీం సల్లల్లాహు అలైహి వస్లలం చూసిరి. వారిని మస్జిద్ నుండి వెళ్ళగొట్టమని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను ఆదేశించిరి. వారందరిని మస్జిద్ నుండి వెళ్ళగొట్టించడం జరిగింది. హజ్రత్ అబూ అయ్యూబ్ , ఉమర్ బిన్ ఖైస్ వద్దకు వెళ్ళిరి. వీరు బనూ ఘనమ్ బిన్ మాలిక్ బిన్ నజ్జార్ తెగకు చెందినవారు. పైగా వారు అవిశ్వాస కాలంలో వారి విగ్రహాలను పర్యవేక్షిస్తుండేవారు. హజ్రత్ అబూ అయ్యూబ్ ఉమర్ బిన్ ఖైస్ వద్దకు వెళ్ళి అతని కాళ్ళు పట్టుకొని మస్జిద్ నుండి బయటికి లాగుకొని వచ్చిరి. అందుకు అతడు ఓ అబూ అయ్యూబ్ ! నీవు నన్ను బనూ సోలబా సమూహాల నుండి వేరుచేయుదువా? అని ఆవేదనను వ్యక్తం చేసెను. ఆ తరువాత అబూ అయ్యూబ్ రాఫిఅ బిన్ వదీఅ వైపుకు వెళ్ళెను. అతడు దుప్పటిని చుట్టుకొని ఉండగా గట్టిగా బయటికి లాగివేసెను. ఆపై ఒక చెంపపెట్టు వేసి అతనిని మస్జిద్ నుండి బయటికి వెళ్ళగొట్టెరి. ఆ తరువాత అబూ అయ్యూబ్ వారినుద్దేశించి ఓ దుష్ట దాంభికులారా! మిమ్ములను దేవుడు శపించుగాకా! రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి మస్జిద్ నుండి దూరంగా వెళ్ళిపొమ్మనిరి. ఆ తరువాత హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ జైద్ బిన్ ఉమ్రూ వైపు వెళ్ళిరి. వీరు అతని గడ్డంను పట్టుకొని బయటికి లాగుకొచ్చి మస్జిద్ నుండి వెళ్ళగొట్టిరి. హజ్రత్ అమ్మారహ్ అతని చాతిపై తన రెండు చేతులతో గట్టిగా కొట్టడంతో అతడు వెంటనే క్రిందపడిపోయెను. అందుకు అతడు ఓ అమ్మరహ్! నీవు నన్ను గాయపర్చినావని ఆవేదన వ్యక్తపర్చెను. అప్పుడు హజ్రత్ అమ్మరహ్! ఓ దాంభికుడా! దేవుడు నిన్ను నాశనం చేయుగాకా! అల్లాహ్ నీ కొరకు సిద్ధం చేసిన శిక్ష రెట్టింపవును గాకా!, ఇకపై రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్‌కు ఎన్నడు సమీపంనకు రాకుము అని హెచ్చరించిరి.

(సీరత్ఇబ్నే హష్షామ్, పుట 246, బాబ్ మన్ అస్లమ మిన్ ఎహ్‌బారి యహూద్ వ నిఫాఖా ప్రచురణ దారే ఇబ్నే హజమ్ 2009)

తబూక్ యుద్ధము సందర్భమున రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తబూక్ వైపు ప్రయాణించు చుండిరి. మార్గమధ్యలో ఒక చోట వారి (సల్లల్లాహు అలైహి వసల్లం) ఒంటె ఖస్వా మాయమైపోయెను. దానిని వెతుకుటకు అనుచరులు బయలుదేరిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్ కూడ యుండిరి. నేను ముందుగా చెప్పినట్లుగా ద్వితీయ ఉక్బా బైఅత్‌లో పాల్గొనిరి, ఆపై వీరు బదర్ యుద్ధంలో కూడ పాల్గొనిరి. అంతకు మించి వీరు హజ్రత్ ఉమ్రూ బిన్ హజమ్‌కు సోదరులు. ఉల్లేఖించు వారు మరల ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ అమ్మారహ్ బృందములో యూదునిగా యుండి ముస్లిం అయిన జైద్ బిన్ సలత్ కూడ యుండెను. ఇతడు బనూ ఖైనుఖ తెగకు చెందినవాడు. ఆ సమయంలో జైద్ వారి ఒంటెలను కాపాలకాయు పనిపై నియమించబడెను.ఆ బృందములోని వారు ఒంటెలపై కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేసేవారు. ఇతడు యూదుడు. కాని తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించెను. ఆ తరువాత దాంబికత్వమును ప్రదర్శించసాగెను. జైద్ ముసల్మానుడైనప్పటికి అతని మనసులో దాంబికత్వము యుండెను. అందుకే ఎంతో అమయాకముగా ఇట్లు అడుగసాగెను. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను తాను ప్రవక్తనని, ఆకాశ వార్తలు తెలుపుతానని ప్రకటించుకొందురు. కాని వారి ఒంటె ఎక్కడున్నదో వారికి తెలియదు. ఆ సమయంలో హజ్రత్ అమ్మారహ్ రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఉండిరి. ఏదో ఒక రకంగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలిసినది. బహుశా అల్లాహ్ తాలా వారికి తెలియజేసి ఉండవచ్చును. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నిశ్చయముగా మీలో ఒకరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్తయని, మీ అందరికి ఆకాశ వార్తలు అందజేయునని భావించుకొనునని, కాని వారి ఒంటే ఎక్కడ తప్పిపోయినదో వారికే తెలియదని ప్రజలలో అనుమానంను కల్పిస్తున్నాడు. కావున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పునదేమనగా, అల్లాహ్ ప్రమాణము! అల్లాహ్ తఆలా నాకు తెలిపినది తప్ప మరేమియును నాకు తెలియదు. గోప్యతతో కూడిన ఏ విషయము నాకు తెలియదు. కాని అల్లాహ్ తాలా నాకు తెల్పినదానినే నేను మీకు తెల్పుచుంటాను. ఆ తరువాత వారు (స) ఆ దాంబికుని నోరు మూయించుటకు ఇట్లనిరి. అల్లాహ్ తాలా నాకు తెల్పినాడు, మరల తెల్పునదేమనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా నా ఒంటెను గురించి నాకు తెలిపినాడు. అది ఫలానా లోయలో వున్నదని అటు వైపు చూపిరి. దాని ముకుతాడు ఒక చెట్టులో ఇరుక్కుపోయినది. వెళ్లి దానిని నా వద్దకు తీసుకొని రాగలరని అనిరి. అనుచరులు వెళ్లి దానిని తీసుకొచ్చిరి. ఈ విధముగా ఆ దాంబికుని నోరు మూయించుటకు అల్లాహ్ తాలా వారి(స)కి తమ ఒంటే ఎక్కడ ఉన్నదనే విషయమును దృశ్యము ద్వారా చూపెను.

బెహుఖీ మరియు అబూ నసీం ఇలా తెలుపసాగిరి. హజ్రత్ అమ్మారహ్ తన పాల్కీని పట్టుకొనుచూ ఇట్లనిరి. నిశ్చయముగా ఈ రోజు ఒక అద్భుతము జరిగినది. ఇప్పుడే రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక వ్యక్తిని గూర్చి తెలుపడం జరిగింది. అతనిని గూర్చి అల్లాహ్ తాలా వారికి తెలియజేయడం జరిగింది. ఆ దాంబికుని విషయమును కూడ అల్లాహ్ తాలాయే హుజూర్ (స)కు తెల్పినట్లుగా కూడ అర్థమైపోయినది. ఆ వ్యక్తి జైద్ బిన్ సలత్. హజ్రత్ అమ్మారహ్‌కు తన బృందములోని ఒక వ్యక్తి ఇట్లు అనెను. అల్లాహ్ ప్రమాణము! నీవు చెప్పినట్లుగానే జైద్ నీవు మా వద్దకు రాక ముందు మాతో అలా మాట్లాడెను. అప్పుడు హజ్రత్ అమ్మారహ్ జైద్ మెడపట్టుకొని ఓ అల్లాహ్ దాసులారా! నా పాల్కీలో ఒక సర్పముండెను, నేను దానిని బయటకు తీయుట గురించి తెలుసుకోలేక పోయానని తమ స్నేహితులతో అనిరి. ఆ తరువాత జైద్‌ను ఉద్దేశించి ఇట్లు అనెను. ఇక ముందు నీకు నాకు ఎలాంటి సంబంధము లేదు. ఆ తరువాత కాలంలో జైద్ పాశ్చాత్తాపము చెందినాడని కొందరు భావించిరి. మరి కొందరు మాత్రం అతడు చివరి వరకు అలాగే అల్లరులు చేసేవాడని, చివరికి ఆ స్థితిలోనే మరణించెనని తెల్పుచుండేవారు.

(తారీఖుల్ ఖమీస్ సంపుటి 3, పుట 18 తబూఖ్ యుద్దము, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2009)

హజ్రత్ జియాద్ బిన్ నుఈయామ్ హజ్రత్ అమ్మారహ్ బిన్ హజమ్‌తో ఇట్లు ఉల్లేఖించిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. నాలుగు విషయాలు ఇలా గలవు. వీటిని అనుసరించిన వారు ముసల్మానులలో పరిగణించబడుదురు. ఒకవేళ ఎవరైన వీటిలోని ఏ ఒక్కటిని వదిలివేసిన మిగిలిన ఆ మూడు అతనికి ఎలాంటి ప్రయోజనమును చేకూర్చలేవు. హజ్రత్ జియాద్ ఇలా తెల్పిరి. నేను హజ్రత్ అమ్మారహ్‌ను ఇలా ప్రశ్నించితిని. ఆ నాలుగు విషయములు ఏమిటి? అందుకు వారు ఇలా సమాధానమిచ్చిరి. అవి నమాజ్ , జకాత్, రోజా, హజ్. (అసదుల్ ఘాబా, సంపుటి 4, పుట 129, ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్‌రూత్) ఈ నాలుగు విషయాలను విశ్వసించడం, వీటిని ఆచరించడం తప్పనిసరి. నమాజ్ కూడ విధిగావించబడింది, జకాత్ ఎవరిపైన విధిగావించబడినదో వారు తప్పకుండా జకాత్ చెల్లించవలెను. రోజా కూడ ఆరోగ్యముగా ఉన్నవారు తప్పకుండా పాటించవలెను. అదే విధముగా ఎవరైతే హజ్ చేయు స్థోమతను కలిగి యుందురో వారు కూడ తప్పకుండా హజ్ చేయుటకు తప్పకుండా ప్రయత్నించవలెను. ఈ విషయాలన్ని అసదుల్ ఘాబాలో లిఖించబడినవి. ముసల్మానులు స్వయముగా ముసల్మానులు అనబడుటకు కావలసిన అర్హతలను పేర్కొన్నారు. అదే విధముగా కొందరు ఉలమాలు వారికి వారే వ్యతిరేకముగా ఫత్వాలు ఇస్తుంటారు. వారు ముసల్మానులుగా పిలువబడుటకు కొన్ని క్రొత్త క్రొత్త నిబంధనలను ఏర్పాటు చేసుకున్నారు.

చర్చింపబడనున్న రెండవ అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్‌బిన్ మసూద్. వీరి మరోక పేరు అబ్దుర్రహ్మాన్. వీరు బనూ హుజైల్ తెగకు

చెందినవారు. వీరి తల్లి పేరు ఉమ్మే అబ్ద్. వీరు హిజ్రి 32వ సంవత్సరము పరమపదించిరి. వీరి తండ్రి పేరు మసూద్ బిన్ ఘాఫిల్. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఆరంభములో ఇస్లాం స్వీకరించిన వారిలో పరిగణింపబడుతారు. హజ్రత్ ఉమర్ (రజి) చెల్లెలు హజ్రత్ ఫాతిమ బిన్త్ ఖత్తాబ్ మరియు ఆమే భర్త హజ్రత్ సయీద్ బిన్ జైద్ ఇస్లాంను స్వీకరించిన రోజులలో వీరు కూడ ఇస్లాంను స్వీకరించిరి. (అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 381-382, 387 ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్) వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లోకి ప్రవేశించక ముందే విశ్వసించసాగిరి. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 112,ప్రచురణ దారుల్ కుతుబ్ ఇల్మియత్ బెహ్రూత్) దారే అర్కమ్ అనగా మక్కాలోని ముసల్మానులు ప్రోగు అగుటకు ఏర్పాటు చేసిన ఒక భవనము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లనిరి. ఇస్లాం స్వీకరించిన ఆరవ వ్యక్తిని నేను. అప్పుడు భూమ్మీద ఇస్లాంను స్వీకరించిన వారిలో మేము ఆరుగురం తప్ప మరొకరు లేకుండిరి. తాను ఇస్లాం స్వీకరించిన సంఘటనను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లు తెలిపిరి. నేను అర్థం చేసుకొను వయస్సుకు చేరుకున్న రోజులలో అనగా మంచి చెడులను గ్రహించు వయస్సుకు చేరుకున్న రోజులలో ఒక రోజు ఉఖ్బా బిన్ అబి ముయీత్ మేకలను నేను మేపుచుండగా, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడికి వచ్చిరి. వారి వెంట హజ్రత్ అబూబకర్ కూడ యుండిరి. ఓ బాలుడా! నీ దగ్గర ఏమైనా పాలున్నాయా? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అందుకు నేను వున్నాయి, కాని నేను కాపలావాడిని కావున మీకు ఇవ్వలేనని సమాధానమిచ్చితిని. బాల్యంలో నుండే వీరు చాలా సజ్జన స్వభావులు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పాలు ఇవ్వని మేకను నా వద్దకు తీసుకొని రమ్మని నాతో అనిరి. ఆరోగ్యముతో యున్న ఒక మేకను నేను వారికి అప్పగించితిని. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దాని కాళ్ళు కట్టివేసితిరి. దాని చనుములపై తమ హస్తమును నెమరుతూ దుఆ చేసిరి. ఇంతలోనే దానిలో పాలు వచ్చెను. అనంతరం అబూబకర్ ఒక పాత్ర తీసుకొచ్చిరి. ఆ పాత్రలో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పాలు పిండిరి. త్రాగమని హజ్రత్ అబూబకర్‌తో అనిరి. హజ్రత్ అబూబకర్ పాలు త్రాగిరి. అనంతరం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం త్రాగిరి. మరల చనుములపై హస్తము వాల్చి ఎండిపొమ్ము అనిరి. అవి ఎండిపోయెను. అనగా గతము మాదిరిగా మారిపోయెను.అప్పుడు నేను వారితో ఓ అల్లాహ్ ప్రవక్త! మీరు చదివిన వాక్యములోని కొంత నాకు నేర్పండని వేడుకొంటిని. బదులుగా నా తలపై హస్తము వాల్చి నీవు తర్ఫీదు పొందిన యువకుడివని అనిరి. నేను వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో 70 అధ్యాయములు గుర్తు చేశానని వారనేవారు. స్వయముగా వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వార నేర్చుకొనిరి. (అసదుల్ ఘాబా, సంపుటి3, పుట 382, ప్రచురణ దారుల్ కుతబ్ బెహ్రూత్) వారిని గూర్చి సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకములో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఖురైషీయులు కాదు, హజీల్ జాతికి చెందినవారు. నిరుపేద వ్యక్తి. ఉఖ్బా బిన్ ముఅయ్యత్ ధనవంతుని మేకలను మేపేవారు. ఇస్లాం స్వీకరించిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవకునిగా మారిరి. వారి సహవాసముతో తుదకు గొప్ప విద్వావంతునిగా, ఉన్నతునిగా తయారైరి. వీరి వాక్యములు, అభిప్రాయములపైనే హన్ఫీ ఫిఖహ్ అధికంగా ఆధారపడి యున్నది.

(సీరత్ ఖాతమున్నబీయీన్ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ పుట 124)

వీరి ధార్మిక విద్య ఔనత్యమును గూర్చి ఒక ప్రత్యేక కథనము కూడ గలదు. హజ్రత్ అబ్నే మసూద్ ఇట్లనిరి. దైవ గ్రంథమును గూర్చిన పూర్తి అవగాహన నాకు గలదని ప్రజలు విశ్వసించేవారు. అన్ని సూరహ్‌ల వాస్తవములు అనగా అవి ఎక్కడ అవతరించినవి, ఎప్పుడు అవతరించినవి అనే విషయాలను గూర్చి కూడ నాకు తెలియును. అబూ వాఇల్ ఇట్లనిరి. వారి ఈ ప్రకటణను ఎవరు కూడ ఖండించలేదు. (అస్‌హాబే బదర్, ఖాజి ముహమ్మద్ సులైమాన్ పుట 107, మక్తబహ్ ఇస్లామియా లాహెూర్ 2015). ఏ నలుగురు అనుచరులతో పవిత్ర ఖుర్ఆన్ పఠనము నేర్చుకోవాలని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరో వారిలో మొదటి పేరు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ గారిదే. (సహి బుఖారి, కితాబుల్ మనఖిబ్ బాబ్ మనాఖిబుల్ అబ్దుల్లాహ్‌బిన్ మసూద్ హదీస్ 3760) దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్‌లో ఈ విషయమును హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ విధముగా తెల్పిరి. ప్రజలలో పవిత్ర ఖుర్ఆన్‌ను కంఠస్తం చేయాలనే ఆలోచనల అధికమయ్యేను. కావున రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఖుర్ఆన్‌ను బోధించుటకు ఉపాధ్యాయుల ఒక బృందమును ఏర్పాటు చేసిరి. వీరు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఖుర్ఆన్‌ను నేర్చుకొని ఇతరులకు నేర్పించేవారు. ఈ నలుగురు ప్రముఖ ఉపాధ్యాయులు. ముందుగా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద ఖుర్ఆన్ నేర్చుకోవడం, ఆ తరువాత ఇతరులకు ఖుర్ఆన్ నేర్పించడం ఈ నలుగురి బాధ్యత. వీరి నుండి కూడ అనుచరులలో అనేకులు ఖుర్ఆన్‌ను నేర్చుకొని వారు ఇతరులకు నేర్పించేవారు. ఆ నలుగురు ఉపాధ్యాయుల పేరుల ఈ విధముగా గలవు. అబ్దుల్లాహ్ బిన్ మసూద్, సాలిమ్ మౌలా అబి హుజైఫా, ముఅజ్ బిన్ జబల్, ఉబై బిన్ కఅబ్. వీరిలో మొదటి ఇద్దరు ప్రస్థానం చేసినవారు, చివరి ఇద్దరు అన్సారులకు చెందినవారు. వృత్తి రీత్యా అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఒక కూలి. సాలిమ్ స్వతంత్రగల ఒక బానిస. ముఅజ్ బిన్ జబల్ మరియు అబీబిన్ కఅబ్ మదీనాకు చెందిన ప్రముఖులు. హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

خذوا القرآن من اربعة من عبد الله ابن مسعود و سالم و معاذ ابن جبل و أبي بن كعب

పవిత్ర ఖుర్ఆన్ చదవదలచిన వారు ఈ నలుగురితో నేర్చుకోగలరు. అబ్దుల్లాహ్ బిన్ మసూద్, సాలిమ్, మఆజ్ బిన్ జబల్, ఉబై బిన్ కాబ్. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లు వ్రాసిరి. వీరు నలుగురు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి పూర్తి ఖుర్ఆన్ పఠనమును నేర్చుకున్నారు. లేదా హుజూర్ (స) పఠిస్తుండగా విని సరిచేసుకున్నారు. వీరే కాకుండా అనుచరులలో అనేకులు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఎంతో కొంత భాగాన్ని ప్రత్యక్షముగా నేర్చుకున్న వారు కూడ ఉన్నారు. కావున ఒక కథనములో ఇట్లు గలదు. ఒక సందర్భములో అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఒక పదాన్ని ఒక విధముగా పఠించగా హజ్రత్ ఉమర్ (రజి) వారిని నివారించిరి. ఈ విధముగా కాదు ఆ విధముగా పఠించుమని సూచించిరి. అందుకు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ లేదునాకు రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగానే నేర్పించారని సమాధానమిచ్చిరి. హజ్రత్ ఉమర్ (రజి) వారిని తీసుకొని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవెళ్ళిరి. ఆపై వీరు ఖుర్ఆన్‌ను తప్పుగా పఠిస్తున్నారని ఫిర్యాదు చేసిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ బిన్ మసూద్ పఠించి చూపుమని ఆదేశించిరి. వారు పఠించి చూపగా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం బాగానే చదివినాడు కదా? అని అనిరి. అందుకు హజ్రత్ ఉమర్ ఓ రసూలుల్లాహ్! మీరు నాకు ఈ పదాన్ని మరొక విధముగా చదువుటకు నేర్పించిరి కదా? అని విన్నవించుకోగా, నీవు పఠించే విధానము కూడ సరైనదే, కావున ఈ విధముగానైన పఠించవచ్చును లేదా ఆ విధముగానైన పఠించవచ్చునని హుజూర్ (స) సమాధానమిచ్చురి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఈ హదీస్ ద్వారా తెలియజేయునదేమనగా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కేవలం ఈ నలుగురు అనుచరులే ఖుర్ఆన్ నేర్చుకోలేదు. ఇతర అనుచరులు కూడ నేర్చుకున్నారు. హజ్రత్ ఉమర్ (రజి) మీరు నాకు ఈ విధముగా నేర్పించారని విన్నవించుకోవడం కూడ వారు హుజూర్ (స) వద్దనే నేర్చుకున్నారనుటకు నిదర్శనం.

(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 427-428)

మరొక కథనములో ఈ విధముగా గలదు. మక్కాలో రసూలుల్లాహ్

సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత పవిత్ర ఖుర్‌ఆన్‌ను బహిరంగముగా అందరికంటే ముందు చదివిన వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ గారున్నారు. ఈ సంఘటన ఇట్లు తెలుపబడెను. ఒక రోజు అనుచరులు గుమికూడగా ఇట్లు మాట్లాడుకొంటుండిరి. ఖురైషీయులు ఖుర్‌ఆన్ పఠనమును బహిరంగంగా ఎన్నడు వినలేదు. ఎవరైనా వారికి వినిపించగరా? నేను వినిపించగలనని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అనిరి. అనుచరులిట్లనిరి. అవిశ్వాసులు మీకు నష్టము కలిగింతురని మేము భయపడుచున్నాము. పైగా నీవు కూలి పని చేసుకునేవాడివి, ఒకవేళ ఎవరైన పలుకుబడి గల వ్యక్తి అయినచో అవిశ్వాసులు అతన్ని దండించదలచినా అతని జాతి వారు అతన్ని రక్షించును. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లనిరి. ఇందుకు మీరు చింతించకండి, అల్లాహ్ తఆలా నన్ను రక్షించును. విచిత్రమైన ఉద్వేగము ఆయా అనుచరులలో వుండెను. రెండవ రోజు సూర్యుడు పూర్తిగా ఉదయించిన తరువాత ఇబ్రాహీమ్ స్థలము వద్దకు చేరుకొని పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమును బహిరంగముగా. بسم الله الرحمن الرحيم الرحمن علم القرآن చదవడం ప్రారంభించగా తమ సమావేశములలో ఆసీనులైన ఖురైషీయులు వారి ఈ చర్య వలన ఆశ్చర్యచకితులైరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చదివే వాక్యములే ఇతడు పఠించుచున్నాడని కొందరనిరి. ఇది విని అందరు నిలిచి వారి ముఖముపై కొట్టసాగిరి. అయినను వారు చదవడం ఆపక సంకల్పించినంత పఠించిరి. తరువాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అనుచరుల వద్దకు తిరిగి వచ్చిరి. వారి ముఖముపై గల చెంపదెబ్బలను చూసి అనుచరులిట్లనిరి. మిమ్ములను కొడుతారనే భయమే మాకు కలుగుచుండెను. అందుకు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లనిరి. ఈ దేవుని శత్రువులు నన్ను కొడుతున్నప్పుడు ఎంత నీచులుగా కనిపించుచుండిరో అంత నీచంగా ఇంతకు ముందెన్నడు కనిపించలేదు. మీరు ఆశించినచో రేపు కూడ నేను ఇలాగే చేటయుకు సిద్ధముగా యున్నాను. అనుచరులు ఇట్లనిరి. అవసరం లేదు. వారు ఇష్టపడనిది మీరు వారికి వినిపించారు, ఇది చాలును.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 383 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్‌రూత్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇస్లాం స్వీకరించిన తరువాత ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తమ వద్ద వుంచుకొనిరి. వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సేవలందించేవారు. నబీ కరీం సల్లల్లాహు వారితో ఇట్లని వుండిరి. ఇంటికి పరదా వేయని సమయంలో నీవు నా పిలుపు విన్నచో అనుమతి లేకుండానే ఇంట్లోకి రావచ్చును. ఒకవేళ ఇంటికి పరదా వేసిఉన్నచో అనుమతి లేకుండా లోనికి రాకూడదు. ఒకవేళ పరదా వేయకుండా తలుపులు తెరచి ఉన్నచో ఎలాంటి అనుమతి లేకుండా లోనికి రావచ్చును. అందుకు నీకు అనుమతి గలదు. దాని అర్థమేమనగా ఆ సమయంలో అచట ఆడవారు ఎవరు లేరని అర్థం. వారు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతి పని చేసేవారు. వారికి పాదరక్షలు తొడిగించేవారు, వెంట వెళ్లవలసి వచ్చినచో వెంట వెళ్ళేవారు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నానమాచరించేటప్పుడు పరదా వేసేవారు. అనుచరులందిలో వారు గోప్యతగలవారనే భిరుదుతో పిలువబడేవారు.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 383 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియ బెహ్‌రూత్) మరొక కథనములో కూడ ఈ విధముగా గలదు. వారిని సాహెబు సివాక్, సాహెబువిసాద్, సాహెబు నాలైన్ అని పిలుచేవారు. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 113 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహ్‌రూత్ 1990)

అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రహస్యము తెలిసినవారు, వారికి పరుపు పరిచేవారు, వారికి పండ్ల పుల్ల ఇచ్చేవారు, పాదరక్షలు సరిదిద్దేవారు. ప్రక్షళనము (వజూ) కొరకు నీళు ఇచ్చేవారు. పైన తెల్పిన అరబి పదాలకు కూడ ఇవే అర్థాములు వచ్చును. వారి పరుపు పరిచేవారు, వారికి వజూ కొరకు నీళ్ళు ఇచ్చేవారు, వారి దంతములుశుభ్రము చేసుకొనుటకు పుల్లను ఇచ్చేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నానమాచరించునప్పుడు పరదా పట్టేవారు, వారి కొరకు పరుపు సరి చేసేవారు, పరుపు సరి చేయుటను సాహెబు సివాద్ అంటారు. హుజూర్ (స) చెప్పులను, సరిచేసేవారు, తొడిగించేవారు, అందుకే వారిని సాహెబు నాలైన్ అందురు. వజూ చేసుకొనుటు నీళ్ళను సిద్ధం చేసేవారు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణంలో ఉండగా వారికి తోడుగా వెళ్ళేవారు. ఈ పనులన్ని చేసేవారు.

అబూమలీహ్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం స్నానమాచరించేటప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ పరదా వేసేవారు. వారు నిద్రించినప్పుడు నిద్ర లేపేవారు. ప్రయాణములో వారి వెంట ఆయుధాలు ధరించే వెళ్ళేవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 113, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ అబూ మూసా ఇట్లు ఉల్లేఖించిరి. మేము యెమెన్ నుండి వచ్చినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబీకులని భావించేవారము. ఎందుకనగా వారు, వారి తల్లి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తరచుగా వచ్చివెళ్ళేవారు. (అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 384) ఇంటికి తరుచుగా వచ్చివెళ్ళేవారు, పనులన్ని చేసేవారు, వారి తల్లి కూడ వచ్చి వెళ్ళుచుండేవారు. అందువలన వీరిట్లనిరి. మేము మొదటి సారి మదీనాకు వచ్చినప్పుడు వారిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కుటుబీంకులుగానే భావించేవారము. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రెండు ప్రస్థానములలో అనగా ఎబిసీనియా వలస, మదీనా వలసలో పాల్గొనిరి. బదర్, ఉహద్, ఖందక్ యుద్ధము, బైఅతె రిజ్వాన్ మొ॥ వాటిలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అనంతరం యర్మూక్ యుద్ధములో కూడ పాల్గొనిరి. హుజూర్ ఏ అనుచరుల జీవితములోనే వారికి స్వర్గ శుభవార్త అందించిరో వారిలో వీరు కూడ వీరు ఒకరు.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 383 ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ )

బదర్ యుద్ధములో అబూజహల్‌ను అంతమొందించుటలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ పాత్ర కూడ యుండెను. హజ్రత్ అనస్ (రజి) ఇట్లనిరి. బదర్ యుద్ధం ముగిసిన తరువాత ఏవరైన అబూ జహల్ గూర్చి సరైన సమాచారమును తీసుకవచ్చెదరా? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అక్కడికి చేరుకొని చూడగా అబూజహల్ యుద్ధమైదానంలో తీవ్ర గాయాలపాలైరి. చివరి క్షణాలలో ఉండిరి. అతడిని అఫ్రా కుమారులు ఆ స్థితికి చేర్చేను. హజ్రత్ ఇబ్నే మసూద్ అతడి గడ్డమును పట్టుకొని నీవే అబూజహల్‌వా? అని ప్రశ్నించెను. అతడు ఆ స్థితిలో కూడ నీవు ఎప్పుడైనా నా కన్న గొప్ప నాయకుడిని హతమార్చితివా? అని చాలా పొగరుగా సమాధానమిచ్చెను. ( సహీ బుఖారి కితాబుల్ మఘాజి, హదీస్ 3962) మొదటి కథనము సహీ బుఖారికి చెందినది. కాని సహీ ముస్లిములో మరొక కథనము కూడ గలదు. అదేమనగా, హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అతడి గడ్డమును పట్టుకొని నీవే అబూజహల్‌వా? అని ప్రశ్నించెను. అందుకు అబూజహల్ ఈ రోజు వరకు నీవు నా కన్న గొప్ప నాయకుడిని హతమార్చితివా? అని ఎదురు ప్రశ్నించెను. మరల కథకుడు ఇలా తెలిపెను. అబూ జహల్ ఇట్లనెను. ఒక రైతు కుమారుల చేతులో వధించకుండా ఉన్నచో ఎంత బాగుండును? అని నిట్టూర్చెను. (సహీ ముస్లిం, హదీస్ 4662) మదీనాకు చెందిన ఇద్దరు యువకులు అతనిని హతమార్చెను. అతడిని ఆ స్థితికి చేర్చెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) తఫ్సీరే కబీర్‌లో ఎంతో వివరముగా ఇలా వ్రాసిరి. శత్రువు ఏ విధముగా జీవితాంతము పగతో రగిలిపోయెను?, చివరికి మరణిస్తూ కూడ ఏ విధముగా మదనపడెనో

తెలుస్తుంది. వారిట్లు వ్రాసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లనిరి. యుద్ధము ముగిసిన తరువాత అబూజహల్ ఒక చోట తీవ్రగాయాలపాలై బాధతో ఆర్తనాదాలు చేయుచుండడను నేను చూశాను. నేను అతని వద్దకు వెళ్ళి ఏం జరిగింది ? అని ప్రశ్నించితిని. అందుకు అతడు నాతో ఇట్లనెను. నాకు నా మరణం వలన ఎలాంటి బాధలేదు. సైనికులు చివరికి చనిపోయేదరు. నాకు ఉన్నటువంటి బాధ ఏమిటనగా నేను కేవలం మదీనాకు చెందిన ఇద్దరు నవయువకుల చేతులతో హతమార్చబడ్డాను. నేను చనిపోతున్నాను. కాని నీవు నాకు ఒక ఉపకారం చేసిపెట్టుము. నేను ఈ బాధల నుండి తప్పించుకోవాలంటే నీవు నీ ఖడ్గముతో నా తలను కోసివేయుము. కాని ఒక విషయం గుర్తుపెట్టుకొనుము. నీవు నా మెడను కొంచం పెద్దదిగా కోయుము. ఎందుకనగా సైన్యాధికారుల తలను కొంచం పెద్దదిగానే కోయడం జరుగుతుంది. అప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇలా సమాధానమిచ్చెను. నేను నీ చివరి కోరికను ఎన్నడు నెరవేరనీయను. చాలా దగ్గరిగా మెడను కోయడం జరిగింది. ఆ విధముగా వారు తన ఖడ్గమును తలకు దగ్గరగా పెట్టి మెండము నుండి అతని తలను వేరు చేసెను. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇలా వ్రాసిరి. చూడండి ఇది ఎంత పెద్ద నరకం!. అబూజహల్‌ను పూర్తిగా కాల్చి బూడిదను చేసింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చేకూర్చవలసిన నష్టాన్ని చేకూర్చలేదని జీవితం మొత్తం ఈర్ష్యతోనే రగిలిపోయెను. చివరికి మృత్యు ఒడిలోకి చేరుతున్న సమయంలో కూడ అతడు తన కోరిక నేరవేర కుండానే మరణించడం జరిగింది. కేవలం ఇద్దరు అనుభవం లేని నవ యువకుల చేతులలో మరణించెను. అతడి తల చాలా చిన్నదిగా చేసి కోయబడెను.

(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 461)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ప్రస్థానము చేసి మదీనా వచ్చినప్పుడు హజ్రత్ మఆజ్ బిన్ జబల్ వద్ద నివాసముండిరి. మరి కొందరి దృష్టిలో వారు హజ్రత్ సఅద్ బిన్ ఖైయిస్మ వద్ద నిలిచిరి. మక్కాలో వారికి హజ్రత్ జుబైర్ బిన్ అల్ అవామ్‌తో సోదరభావంను కుదుర్చబడెను. మదీనాలో హజ్రత్ మాఆజ్ బిన్ జబల్ ను ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ధార్మిక సోదరునిగా చేసిరి. మదీనాకు వచ్చిన తరువాత ఆరంభములో వారి ఆర్థిక స్థితి మంచిగా లేకుండెను. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వలసదారులకు మస్జిద్ నబ్వీకి సమీపములో నివాసము ఏర్పాటు చేయగా బనూ జుహ్‌రహ్ వ్యక్తులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను కూలీ మనిషి, నిరుపేదగా భావించి, మేము పెద్దలమని అనుకొని తమ వెంట వుంచుకొనుటకు సంకోచించిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగా మీరీ విధముగా వ్యత్యాసము చేయుటకే అల్లాహ్ తఆలా నన్ను పంపినాడా? ఏ జాతి బలహీనులకు హక్కులు ఇవ్వబడవో ఆ జాతి ఎన్నడు ప్రగతి చెందదు అని వారనిరి. అనంతరం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ నకు నివాసము ఏర్పాటు చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 11-12) హజ్రత్ ఇబ్నె మసూద్ ఇట్లు ఉల్లేఖించిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిసా అధ్యాయము చదివి వినిపించమని నాతో అనిరి. మీపైనే అవతరించినదానిని మీకు నేనెలా వినిపించగలనని నేను వేడుకొంటిని. మరొకరు పఠించుచుండగా వినుటకు నేను ఇష్టపడతానని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. వారిట్లనిరి. కనుక నేను చదవడం మొదలు పెట్టితిని.

నేను فَكَيۡفَ اِذَا جِئۡنَا مِنۡ كُلِّ اُمَّةٍۭ بِشَهِيۡدٍ وَّجِئۡنَا بِكَ عَلٰى هٰٓؤُلَاۤءِ شَهِيۡدًا ( అన్నిసా: 42) అనగా ప్రతి ప్రజా సమూహము నుండి మేము ఒక సాక్షిని తెచ్చి, మేము నిన్ను వారిపై సాక్షిగా చేసి నిలిపినప్పటి స్థితి ఎట్లుండునో! అను సూక్తి వరకు చేరుకోగా ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు కార్చుచుండిరి. కథనముల ప్రకారము ఇక చాలని వారనిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 384)

ఒకసారి హజ్రత్ ఉమర్ ఫారూఖ్ అర్ఫాత్ ప్రాంతములో నిలబడి యుండిరి. ఒక వ్యక్తి వారి వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ అమీరుల్ మోమినీన్!. (వారు ఖలీఫాగా ఉన్న కాలం నాటి విషయమిది). నేను కూఫా నుండి వచ్చాను. ఒక వ్యక్తి చూడకుండానే పవిత్ర ఖుర్‌ఆన్ వాక్యములను సరిచేయుచున్నాడు. అప్పుడు వారు కోపముగా ఇలా అనిరి. నీకు కీడు కలుగుగాకా!. ( ఇది అరబ్ వారు కోపంలో ఉన్నప్పుడు పలుకే పలుకు) ఎవరు ఆ వ్యక్తి?. అందుకు అతడు భయంతో అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అని మెళ్ళ మెళ్ళగా సమాధానమిచ్చెను. ఆ సమాధానము వినగానే హజ్రత్ ఉమర్ కోపం తగ్గిపోయినది. చివరికి పూర్తిగా గత స్థితికి చేరుకొనిరి. ఆ తరువాత ఇట్లనిరి. ఈ విషయంలో నేను అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను కాకుండా మరొకరిని అర్హులుగా భావించను అని సమాధానమిచ్చిరి. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 128 హదీస్ 175).

వారు చూడకుండానే పవిత్ర ఖుర్‌ఆన్‌ను లిఖించేవారు. హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లు తెల్పిరి. ఒకసారి రాత్రివేళలో నేను హజ్రత్ అబూబకర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ సమీపం నుండి వెళ్ళుచుంటిమి. ఆ సమయంలో వారు నవాఫిల్ చదువుచుండిరి. నమాజ్‌లో ఖుర్‌ఆన్ కరీంను పఠించుచుండిరి. ఖయామ్ స్థితిలో (నిలబడి) ఉండిరి. పఠణము చేయుచుండిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి వారి పఠణమును వినుచుండిరి. ఆ తరువాత అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రూకూ చేసెను. ఆ తరువాత సజ్దా చేసెను. ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ దేవుని దాసుడా! ఇప్పుడు నీవు ఏమి ఆశించినను అది నీకు దక్కునని తెల్పిరి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్లిపోయిరి. మరల ఇట్లనిరి. పవిత్ర ఖుర్‌ఆన్ అవతరించునప్పుడు ఎంత స్వచ్ఛముగా అవతరించెనో అంతే స్వచ్ఛముగా ఎవరైన వినదలిచినచో వారు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ నుండి వినగలరని తెల్పిరి. ( మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 156-157 కథనము 265).

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ యజీద్ ఒక కథనములో ఇట్లు తెలిపిరి. మేము హజ్రత్ హుజైఫ వద్దకు వెళ్ళితిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో దగ్గరి పోలికలు గల వ్యక్తి, వారి పద్ధతిని పాటించే వ్యక్తి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసే పనులు చేసే వ్యక్తి; హదీసులు విన్న వ్యక్తి గురించి మాకు తెలుపండి, తద్వారా మేము వారితో విద్య పొందుతామని మేమంటిమి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎక్కువగా పోలివున్న వ్యక్తి అబ్దుల్లాహ్ బిన్ మసూద్ అని వారు సమాధానమిచ్చిరి. ( అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 385, ) వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాంప్రదాయమును, ఆచరణలను ఎంత నిష్టాపరతగా ఆచరించేవారనగా, రసూలే కరీం సల్లల్లాహు అలైహి







వసల్లం పరమపదించిన తరువాత అనుచరులలో ఎవరినైన నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అలవాట్లు, అభిరుచులు, నడవడికలు, ఆచర వ్యవహారాలకు అతి దగ్గరగా ఉన్న వారు ఎవరైన ఉన్నారని అని ప్రశ్నించినచో హ్రజత్ హుజైఫా ఇట్లు సమాధానమిచ్చేవారు నా దృష్టిలో నడవడికలో, సంభాషణలలో, ఆచార వ్యవహారములలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అతి సమీపంగా అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఉండేవారు. బహుశా అందుకే అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌నకు ఇష్టమున్న విషయములే నా సమాజము కొరకు నేను ఇష్టపడుచున్నాని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనేవారు. (సహి బుఖారి కితాబుల్ మనాకిబ్ హదీస్ 3762).

మంచి జీవిత చరిత్ర, మధ్యేమార్గమును అవలంభించుటలో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోల్చబడేవారని హ్రజత్ అల్కమ ఉల్లేఖించిరి.

హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ కుమారులు ఉబైదుల్లాహ్ ఇట్లనిరి. రాత్రి ప్రజలు నిద్రించుచున్నప్పుడు తహజ్జుద్ కొరకు లేచేవారు. ఒక రాత్రి నేను వారిని ఉదయం వరకు తేనె టీగ వలె మెల్లిగా చదువుచుండగా వింటిని. ( అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 386) అనగా వారు మెల్ల మెల్లగా నెమ్మదిగా దుఆలు చేసేవారు. లేదా ఖుర్‌ఆన్ పఠనము చేసేవారు. హ్రజత్ అలీ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒకవేళ నేను ఎవరిని సంప్రదించకుండా ఎవరినైన అమీర్‌గా నియమించదలచినచో అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను నియమించేవాడిని.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 385)

మరొక సందర్భమున హ్రజత్ అలీ గారి ఈ విషయమును ఈ విధముగా తెల్పిరి. త్రబుకాతుల్ కుబ్రాలో ఈ విధముగా లిఖించబడినది. హ్రజత్ అలీ ఈ విధముగా ఉల్లేఖించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. ఒకవేళ నేను ముసల్మానులతో సంప్రదించకుండా ఎవరినైన అమీర్‌గా నియమించదలచినచో అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను నియమించేవాడిని. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఈ విధముగా తెల్పిరి. నేను ఇస్లాంను స్వీకరించిన తరువాత ఏనాడు కూడ సూర్యోదయం అయినా తరువాత నిద్రించలేదు. (అత్తడుకాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 114)

ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలిపినట్లు హ్రజత్ అలీ ఉల్లేఖించిరి. సలహా తీసుకోకుండాననే ఎవరినైనా నేను అధ్యక్షునిగా చేసినచో అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను చేసేవాడిని. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ బక్కగా, ఎత్తు తక్కువగా, ఎర్రగా యుండేవారు. కాని దుస్తులు చాలా మంచివి ధరించేవారు. అత్తరు పెట్టుకునేవారు. హ్రజత అలీ ఇట్లు తెలిపిరి. ఒక సారి ఏదో పని మీద రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చెట్టు ఎక్కమని అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను ఆదేశించిరి. వారి బక్క, బలహీన కాళ్లను చూచి అనుచరులు నవ్విరి. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల ఇట్లనిరి. ఎందుకు నవ్వుచున్నారు. అబ్దుల్లాహ్ పుణ్యముల భారము ఉహద్ పర్వతము కంటే ఎక్కువుండును. వారి గురించి హ్రజత్ ఉమర్ ఇట్లనిరి. ఈ వ్యక్తి విద్యతో నిండిన ఒక పాత్ర. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ విద్యా స్థానమును మనము ఈ విషయముతో అంచనా వేయవచ్చును. తహ్రజత్ మఆజ్ బిన్ జబల్ మరణ సమయము ఆసన్నమైనప్పుడు మాకొక ఉపదేశము చేయండని వారిని కోరబడెను. వారిట్లనిరి. విద్య, విశ్వాసానికి ఒక స్థాయి గలదు. దానిని పొందుటకు ప్రయత్నించిన వ్యక్తి సఫలమగును. అనంతరం విద్య, విశ్వాసమును నేర్చుకొనుటకు హ్రజత్ మఆజ్ బిన్ జబల్ నలుగురు విద్వాంసుల పేర్లు సూచించిరి. వారిలో హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ పేరు కూడ యుండెను. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ మరణ వ్యాధిలో వారిని పరామర్శించుటకు హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు తఆలా అన్‌హు వచ్చి ఇట్లనిరి. మీకేదైనా ఫిర్యాదు గలదా? ఫిర్యాదు నాతో అడిగినచో నాకు నా పాపముల గురించి ఫిర్యాదు గలదు. నేనెన్నో పాపములు చేసినానని వారనిరి. అనంతరం హ్రజత్ ఉస్మాన్ ఇట్లడిగిరి. మీకేదైనా అవసరమున్నదా? అవును నాకు దేవుని కరుణ అవసరమని వారనిరి. హ్రజత్ ఉస్మాన్ ఇట్లనిరి మీకు ఒక వైద్యున్ని పంపనా? నన్ను వైద్యుడే వ్యాధికి గురి చేసెనని వారనిరి. అనగా అల్లాహ్ తఆలా ఇష్టమునే ఇష్టపడుచున్నాను. మీ కొరకు గౌరవ వేతనం నిర్ణయించనా? అని హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు అనిరి. నాకు అవసరం లేదని వారనిరి. మీ కుమార్తెలకు ఉపయోగపడునని హ్రజత్ ఉస్మాన్ అనిరి. నా కుమార్తెలు లేమితనముతో బాధపడుతారనే ఆందోళన మీకు గలదా? ప్రతి రోజు రాత్రి వాఖిఅ అధ్యాయము చదవాలని నేను వారికి సూచించితిని. ఎందుకనగా ప్రతి రోజు వాఖిఅ అధ్యాయము చదివిన వ్యక్తిని ఎన్నడు ఆకలి దరిచేరదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు నేను విన్నాను. అల్లాహ్ తఆలాపై వారికి ఇంత నమ్మకముండెను. ఈ ప్రకాశించు నక్షత్రముల సంతృప్తి స్థాయి ఇట్లుండెను. సల్మా బిన్ తవామ్ ఇట్లనిరి. ఒక వ్యక్తి హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌ను కలిసి తన స్వప్నమొకటి తెలిపెను. నేను రాత్రి తమరిని స్వప్నములో చూశాను. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఎత్తైన వేదికలో ఆసీనులైయున్నారు. మీరు ఆ వేదిక క్రింద వున్నారు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లన్నారు. ఓ ఇబ్నె మసూద్ నా వద్దకు రమ్ము. నీవు నా తరువాత చాలా విసిగిపోయావు. అబ్దుల్లాహ్ బిన్ మసూద్ ఇట్లడిగిరి. అల్లాహ్ ప్రమాణముగా నీవు ఈ స్వప్నము చూచితివా? అవునని ఆ వ్యక్తి అనెను. నీవు నా జనాజ ప్రార్థన చదువుటకు మదీనా నుండి వచ్చితివా? అని అనిరి. అనంతరం కొంత కాలములోనే వారు మృతి చెందిరి. వారు మదీనాలో 32 హి॥ సం॥లో మృతి చెందిరి. హ్రజత్ ఉస్మాన్ వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. జన్నతుల్ బఖీలో సమాధి చేయబడిరి. 60 సం॥ల వయసు దాటిన తరువాత వారు మృతి చెందిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ మృతి చెందినప్పుడు హ్రజత్ అబూ మూసా హ్రజత్ అబూ మసూద్‌తో ఇట్లనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ తన లాంటి విశిష్టతలు గల మరొక వ్యక్తిని వీడినారని మీరు భావించుచున్నారా! బదులుగా హ్రజత్ అబూ మసూద్ ఇట్లనిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళే అనుమతి మాకు లేనప్పుడు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌నకు లోపల ప్రవేశించే అనుమతి లభించేది. మేము వారి సమావేశములో లేనప్పుడు వారి సేవ చేసే అవకాశము హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్‌నకు లభించేది. వారి సహవాసముతో వారు లబ్ది పొందేది. కనుక వారి వంటి విశిష్టతలు మరొకరికి ఎలా లభించును. హుజూరె అన్వర్ ఇట్లనిరి. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ గురించి ఇంకా కొన్ని కథనములు, సంఘటనలు మిగిలి వున్నాయి. వాటిని తరువాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్. ఈ ప్రకాశించుచున్న నక్షత్రముల అడుగుజాడలలో నడిచేందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!


| హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

## మా బోధన.

మనస్పూర్తిగా దానిని అమలు చేయనంత వరకు కేవలము నోటితో బైఅత్ పదాలు పలుకుట వ్యర్థమేనని భావించుము. ఎవడేని నా బోధనను మనసర్పూర్తిగా అమలు పరచినచో అతడు నా గృహములో ప్రవేశించబడును. అతనిని గూర్చి దైవం తన వాక్కుతో ఇలా వాగ్ధానం చేసెను. **ఇన్నీ ఉహాఫిజు కుల్లమన్ ఫిద్దార్.** అనగా నీ గృహ నాలుగు గోడల మధ్య నున్న ప్రతి వానిని నేను రక్షించుదును. మంటి పెంకలతో నిర్మించుకున్న నా గృహములో నివాస ముంటున్న వారే నా గృహ వాస్తవ్యులని ఇక్కడ మీరు భావించకుము. నన్ను పూర్తిగా అనుసరించు వారు కూడ నా ఆధ్యాత్మిక గృహ వాస్తవ్యులే. అనుసరించుటకు ఈ నిబంధనలు గలవు. సర్వాధికారము గల, సర్వము సృష్టించి, స్థిరపర్చిన దేవుడోకడు ఉన్నాడని వారు విశ్వసించవలెను. తన సుగుణాలలో అతడే ఆది, అంతము. అతడు అచంచలుడు. అతడొకరికి పుత్రుడు కాడు, అతడికి పుత్రుడు గాని లేడు. అతడు దు:ఖములకు, శిలువనెక్కుటకు, మరణమునకు అతీతుడు. అతడు దూరమున్నను దగ్గరుండును. దగ్గరున్నను దూరముండును. ఒక్కడున్నను అతడి మహిమలు అనేకములు, వేర్వేరు. మానవునిలో వచ్చిన ఒక నూతన మార్పునకు అనుగుణముగా అతడొక నూతన రూపము నందు గోచరించును. ఒక నూతన మహత్యము ద్వారా అతనితో వ్యవహరించును. తనలో వచ్చిన మార్పును బట్టి మానవుడు అల్లాహ్‌లో కూడ మార్పును చూస్తాడు. అలా అని అల్లాహ్‌లో ఎలాంటి మార్పు రాదు. పైగా అతడు ఆది నుండి అచంచలుడు మరియు పరిపూర్ణుడు. కాని మానవుని పరివర్తనం చెందు సమయంలో సన్మార్గము నవలంభించినప్పుడు అల్లాహ్ కూడ ఒక క్రొత్త రూపములో అతనికి దర్శనమిచ్చును. మానవునిచే బహిర్గతమగు అన్ని రకాల అభివృద్ధి స్థితుల యందు శక్తి స్వరూపడైన దైవం కూడ ప్రగతి పంథాలో తన మహాత్యము చూపును. ఎక్కడైతే అద్భుతమైన మార్పు సంభవిస్తుందో అక్కడే అద్భుతమైన శక్తి జనిస్తుంది. అద్భుతాలకు, మహిమలకు ఇదే పునాది. అతడు అల్లాహ్. ఇదే మన పరంపర నిబంధన. అతనిని విశ్వసించి తమ వ్యక్తిత్వంపై, తమ విశ్రాంతులపై, తమ సత్సంబంధాలపై అతనికే ప్రాముఖ్యత నిమ్ము. ఆచరణాత్మకముగా, ధైర్యసహాసాలతో అతని మార్గములో స్వచ్ఛత, విధేయతను ప్రదర్శించుము. ప్రపంచీకులు తమ సాధనాలపై, బంధుమిత్రువులపై అతనికి ప్రాముఖ్యతనివ్వరు. కావున మీరతనికి ప్రాముఖ్యతనివ్వుము. ఫలితముగా ఆకాశమునందు మీరతని వర్గీయులుగా లిఖించబడుదురు. అనుగ్రహ సంకేతములను చూపుట అనాదిగా కొనసాగుచున్న అల్లాహ్ అలవాటు. ఈ అలవాటులో మీరు భాగస్వాములగుటకు మీకు అతనికి మధ్య ఎలాంటి దూరం ఉండకూడదు. మీ అభిష్టమే అతని అభిష్టమై, మీ కోరికలే అతని కోరికలై, మీ తలలు జయాపజయాలయందు మరియు ఎల్లప్పుడు అతని ఆస్థానములోనే పడి ఉండాలి. ఫలితముగా కోరినట్లు చేయబడును. మీరిట్లు చేసినచో చాలా కాలం నుండి దాచుకున్న ఆ అల్లాహ్ మీకు దర్శనమిచ్చును. ఇలాంటి వారు మీలో వున్నారా?. ఇందుకు అనుగుణముగా నడుచుకుంటూ అతని అభిష్టము కోరువాడు గలడా?. దైవనియోగము పట్ల కోపగించుకోకూడదు. కనుక నీవు ఆపదలను చూసి ఇంకా ముందడుగు వేయుము. అదే నీ ప్రగతికి వారధి అగును. అల్లాహ్ ఏకేశ్వరోపాసానమును భూమిపై వ్యాపింపజేయుటకు తమ శక్తి నంతయును ఉపయోగిస్తూ ప్రయత్నించుము. అతని దాసులను కనికరించుము. వారిపై మాటలతో గాని, చేతులతో గాని, మరే విధముగా నైన దౌర్జన్యము చేయకుము. ప్రాణులకు మేలు కల్గించుటకు ప్రయత్నించుము. మీ ఆధినములో ఉన్నప్పటికి వారిపై గర్వమును ప్రదర్శించకుము. ఇతరులు దూషించినను మీరు ఎవరిని దూషించకుము. సామాన్యుడిగా, సహనశీలుడిగా, సత్సంకల్పముతో మానవజాతికై సానుభూతుడవు కమ్ము. తద్వారా స్వీకరించబడుదురు. సానుభూతిని చూపువారు ఎందరో గలరు, కాని వారు అంతర్గతముగా తోడేలు లాంటివారు. బాహ్యముగా సాధవులుగా కనబడువారు అనేకులు గలరు, కాని వారు అంతర్గతముగా సర్పాల లాంటివారు. కనుక అంతర్గత, బహిర్గతల స్థితులు ఒకటి కానంత వరకు మీరు అతని సన్నిధిలో స్వీకరించబడరు. ఉన్నతులై అల్పులను కనికరించుము కాని, వారిని కించపరుచకుము. విద్వాంసులై అజ్ఞానులకు ఉపదేశించుము. కాని, ఆడంబరముతో పరిహసించకుము. ధనవంతులై పేదలకు సహకరించుము కాని, నిన్ను నీవు పొగడుకుంటూ గర్వించకుము. వినాశక మార్గాలకు భయపడుము. దేవునితో భీతిచెందుము మరియు ధార్మికతను అవలంభించుము. ప్రాణులను పూజించకుము. తమ ప్రభువు వైపు పూర్తిగా మరులుము. ప్రపంచము పట్ల అనాసక్తిచూపుము. అతనికే అంకితమైపోవుము. అతని కొరకే జీవించుము. అన్ని అపరిశుభ్రతను, అన్ని పాపములను అతని కొరకే ద్వేషించుము. నీవు రాత్రియంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి ఉదయం సాక్ష్యమివ్వ వలెను. నీవు పగలంతయు ధార్మికతతో గడిపినావని నీ కొరకు ప్రతి రాత్రి సాక్ష్యమివ్వ వలెను. ప్రపంచీకుల శాపనార్థములకు భయపడకుము. అవి చూస్తుండగానే పొగ మాదిరిగా మాయమగును. అవి పగలును రాత్రిగా మార్చలేవు. కావున నీవు అల్లాహ్ శాపమునకు భయపడుము. అది ఆకాశము నుండి పడును. అది ఎవరిపైన పడునో వారి ఇహపరలోకములను నాశనం చేయును. మీరు కపటమును అవలంభించి తమను తాము కాపాడుకోలేరు. ఎందుకనగా మీ ఆరాధ్యుడైన ఆ భగవంతుడి దృష్టి మానవుని పాతాళము వరకు పడును. మీరు అతనిని మోసగించగలరా?. కనుక మీరు సాధువులుగా, పవిత్రులుగా, పరిశుద్ధులుగా, సత్యవాదులుగా మారుము. మీలో కొంచమైనను కపటము మిగిలియున్నను అది మీలో నున్న ప్రకాశమునంతటిని కనుమరుగు చేయును. మీలో ఏ కోణ లోనైన గర్వము, కపటము, స్వార్థం, అలసత్వం ఉన్నచో మీరు స్వీకరించబడుటకు అర్హులు కారు. మీరు కేవలం కొన్ని విషయములనాచరించి మా వంతు పని మేము చేసితిమని భావించి తమను మోసగించుకోకుము. ఎందుకనగా మీలో సంపూర్ణ పరివర్తనం రావాలని అల్లాహ్ ఆశిస్తున్నాడు. అతడు మీ నుండి ఒక మరణంను కోరుచున్నాడు. తరువాత మిమ్ము జీవింపజేయును. కనుక మీరు తొందరగా పరస్పరము సంధి చేసుకొనుడు, మీ సోదరుల దోషములను క్షమించుము. తన సోదరునితో సంధికి రాజిపడని వాడు జిత్తులమారి.

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

అతడు నాశనము చేయబడును. ఎందుకనగా అతడు విభేదాలను సృష్టింస్తున్నాడు. మీరు మీ మనోవాంఛలను అన్ని కోణాల నుండి విడనాడుము. పరస్పర వ్యతిరేకతలను దూరము చేసుకొనుము. సత్యవంతుడవై అసత్యుని వలే వినమ్రతతో జీవించుము, ఫలితముగా క్షమించబడుదురు. స్థూల స్వార్థబుద్ధిని వీడనాడుము. ఏ ద్వారము నుండి మీరు పిలువబడుదురో అట్టి ద్వారము నుండి ఒక స్వార్థబుద్ధుడు ప్రవేశించలేడు. దేవుని నోటి నుండి వెలువడిన వాటిని నేను ప్రకటించాను. వీటిని నమ్మని వాడు ఎంతో దురదృష్టవంతుడు. నింగిపై అల్లాహ్ మీతో సంతోషపడాలని మీరు కోరినచో మీరందరు పరస్పరము ఒకే తల్లి బిడ్డలుగా మారుము. తన సోదరుని పాపములను అధికముగా క్షమించువాడు మీలో అందరికన్న గొప్పవాడు. కక్షగట్టి క్షమించని వాడు అభాగ్యుడు. కనుక అతనికి నాలో భాగము లేదు. అల్లాహ్ శాపముతో భయపడుము. అతడు పరిశుద్ధుడు, అభిమానవంతుడు. దుష్టుడు అతని అల్లాహ్ సామీప్యమును పొందలేడు. గర్వితుడు అతని సామీప్యమును పొందలేడు. దుర్మార్గుడు అతని సామీప్యమును పొందలేడు. మోసగాడు అతని సామీప్యమును పొందలేడు. అతని నామము పట్ల పౌరుషంలేని ప్రతి ఒక్కరు అతని సామీప్యమును పొందలేరు. కుక్కలు, చీమలు, గద్దల వలే ప్రపంచమును దోచుకొను వారు, ప్రపంచములో భోగభాగ్యములు అనుభవించు వారు అతని సామీప్యమును పొందలేరు. ప్రతి అపవిత్ర నేత్రం అతని నుండి దూరముండును. ప్రతి అపవిత్ర హృదయము అతని నెరుగదు. అతని కొరకు అగ్నిలో పడువాడు, అగ్ని నుండి విముక్తిని పొందును. అతని కొరకు ఏడ్చువారు, ఒకరోజు నవ్వును. అతని కొరకు ప్రపంచమును వీడినవాడు ఒకరోజు అతనిని పొందును. మీరు స్వచ్ఛమైన మనస్సుతో, పూర్తి సత్యతతో, అన్వేషించు అడుగులతో దేవునికి మిత్రుడవు కమ్ము. అప్పుడు అతడు మీకు మిత్రుడగును. మీరు మీఅధీనుల, మీ భార్య పిల్లల, మీ పేద సోదరుల పట్ల దయ చూపుము. ఫలితముగా ఆకాశమునందు మీపై దయ చూపబడును. మీరు నిజానికి అతనివారైపోవుము, అతడు మీవాడైపోతాడు. ప్రపంచము వేల ఆపదలకు నిలయం. అందులో ఒకటి ప్లేగ్ వ్యాధి. కావున మీరు దేవునితో పటిష్టబంధమును ఏర్పర్చుకొనుము, ఫలితముగా ఆ ఆపదలు దూరమైపోవును. ఆకాశం నుండి అనుమతి లేనిదే భూమండలంపై ఏ ఆపద సంభవించదు. ఆకాశం నుండి అనుగ్రహం దిగనిదే భూమండలం నుండి ఏ ఆపద తొలిగిపోదు. కనుక మీరు కొమ్మలను విడిచి వేరును పట్టుకొనుటలో తెలివిని ఉపయోగించుము. ఔషధము, ఉపాయములు నిషేధములు కావు. కాని వాటిని విశ్వసించుట నిషేదము. ఒకవేళ మీలో శక్తి ఉన్నను, అల్లాహ్ కోరినదే చివరికి జరుగును. అల్లాహ్‌ను నమ్ముకొను స్థానమే అన్నింటికన్న గొప్ప స్థానము. మీ కొరకు ఒక ముఖ్యమైన బోధన గలదు. ఖుర్‌ఆన్‌ను వియోగుల వలే వదిలివేయకుము. అందులోనే మీ జీవితము గలదు. ఖుర్‌ఆన్ ఆదరించు వారు ఆకాశమందు గౌరవించబడుదురు. ప్రతి హదీసు, ప్రతి సుభాషితము కంటే ఖుర్‌ఆన్‌కు ప్రాముఖ్యత నిచ్చువారు ఆకాశము నందు అగ్రగణ్యులుగా నిలుచుదురు. సర్వ మానవులకు భూమి యందు ఖుర్‌ఆన్ తప్ప మరొక గ్రంథము లేదు. సర్వ మానవులకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గాకుండా మరో మధ్యవ్యర్తి, ప్రవక్తగాని లేరు. కావున మీరు ఇట్టి వైభవోపేతమైన గొప్ప ప్రవక్తతో సత్యాభిమానము, సత్సంబంధము ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించుము. ఆకాశమునందు మీరు విముక్తి పరులగా పరిగణించగోరినచో అతనిపై ఇతరులకు ఏ విధమైన ప్రాముఖ్యత నివ్వకుము. మరల గుర్తుంచుకొనుము. విముక్తి మరణాంతరము లభించునది కాదు. అది అనగా వాస్తవ విముక్తి ఈ ప్రపంచమునందే తమ కాంతిని వెదజల్లును. విముక్తిపరులెవరు?. ఎవరైతే అల్లాహ్ సత్యవంతుడని మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్, ప్రాణులందరి మధ్యవర్తి, సిఫారిసు కర్త అని, ఆకాశము క్రింద అతనికి సమాస్థానము గల మరో ప్రవక్త లేడని, ఖుర్‌ఆన్ స్థానము నందుకొను మరో గ్రంథము లేదని, సదా జీవించి ఉండాలని అల్లాహ్ ఎవరిని కోరలేదు కాని, ఈ గౌరవప్రదమైన సందేశహరుడు జీవించి ఉన్నాడని నమ్మువాడు. మరియు అతడు సదా జీవించివుండుటకు అల్లాహ్ అతని ఆధ్యాత్మిక కార్యములను, శాసనాలను పునరుత్థానదినము వరకు జారి చేసి ఉన్నాడు. ఫలితముగా ఇస్లామ్ భవన నిర్మాణపూర్తికై తప్పనిసరిగా రానున్న ఈ మసీహ్ మౌవూద్‌ను ప్రపంచమునకు పంపెను. ఎందుకనగా మూసా (అ) పరంపరకు నొసంగిన విధముగా ముహమ్మద్ (స) పరంపరకు ఆధ్యాత్మిక రూపమందు ఒక మసీహ్‌ను పంపకుండా ఈ ప్రపంచం అంతము కాజాలదు. ఈ విషయమును గూర్చియే ఈ సూక్తి సూచిస్తున్నది. **ఇహ్‌దిన స్సిరాతల్ ముస్తకీమ సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం** (ఫాతిహ్: 6-7) పూర్వీకులు పోగొట్టుకొన్నది మూసా పొందెను. మూసా పరంపర పోగొట్టుకొన్నది ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పొందెను. నేడు ముహమ్మద్ పరంపర మూసా పరంపర స్థానము నందుగలదు. కాని వైభవము రీత్య వెయ్యిరెట్లకుపైగా ఉన్నతములో నున్నది. మూసాను పోలినవాడు మూసా కంటే అత్యున్నతుడు. అదే విధముగా ఇబ్నే మరియంను పోలినవాడు ఇబ్నే మరియం కంటే ఉత్తముడు. అంతేగాకా ఏ విధముగానైతే మసీహ్ ఇబ్నే మరియం మూసా తరువాత పదనాల్గవ శతాబ్ధిలో అవతరించెనో ఆ విధముగానే ఆ మసీహ్ మౌవూద్ కూడ కాలానుగుణంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత పదనాల్గవ శతాబ్ధిలో, (2) అది కూడ మసీహ్ ఇబ్నే మరియం అవతరించినప్పుడు యూదుల పరిస్థితి ఎలా ఉండెనో , అలాంటి పరిస్థితులలో ముసల్మానులు ఉన్నప్పుడు అవతరించెను. కావున నేనే మసీహ్‌ను. అల్లాహ్ కోరునదే చేయును. అతనితో పోరాడు వాడు అజ్ఞాని. అలా కాకుండా ఇలా జరుగవలసి ఉండాలని ఆరోపణలు చేయువాడు మూర్ఖుడు. అతడు నన్ను ప్రకాశించు సంకేతములతో అవతరింపజేసెను. అవి పదివేలకు పైగా గలవు. వాటిలో ఒక సంకేతం ఈప్లేగు వ్యాధి. కావున నిజాయితిగా నా బైఅత్ చేసి, మనస్ఫూర్తిగా నన్ను అనుసరిస్తూ, నా విధేయతలో లీనమై తన కోరికలన్నింటిని వీడిన వ్యక్తికే ఈ ఆపదల సమయమునందు నా ఆత్మ సిఫారిస్సు చేయును. కావున ఓ ప్రజలారా!


## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

“క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము.” (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

తమను తాము నా సమాజీకులుగా పరిగణించుకొను వారలారా! నీతి, నిజాయితిలతో ధార్మిక మార్గములను అనుసరించినప్పుడే ఆకాశం నందు మీరు నా అనుయాయులుగా పరిగణింపబడుదురు.

కావున మీ ఐదు పర్యాయముల నమాజ్‌లను మీరు అల్లాహ్‌ను చూస్తున్నట్లుగా భయ, భక్తులతో సలుపుము. మీ ఉపవాస వ్రతమును అల్లాహ్ కొరకే స్వచ్ఛతతో పూరించుము. విధిదానము (జకాత్) యోగ్యత గల ప్రతి ఒక్కడు విధిదానము చేయవలెను. హజ్ చేయుటకు అర్హుడైనవాడు, అవరోధములు లేకున్నచో తప్పక హజ్ చేయవలెను. పుణ్యకార్యములను జాగ్రతగా తలపెట్టుము. దుర్మార్గమును విసిగి వేసారి విడిచి పెట్టుము. నిష్టాపరత రహిత ప్రతి కార్యము అల్లాహ్ వరకు చేరదను విషయమును నిశ్చయముగా జ్ఞప్తియందుంచుకొనుము. ప్రతి పుణ్యకార్యమునకు మూలము నిష్టాపరతయే. ఏ కార్యములో ఈ మూలము వ్యర్థము కాదో, ఆ కార్యము కూడ వ్యర్థ రహితముగా నుండును. పూర్వ విశ్వాసులు పరీక్షించబడినట్లే రకరకాల కష్ట, నష్టాలతో మిమ్ము కూడ పరీక్షించుట తథ్యం. కనుక జాగ్రతగా నుండుము. పొరపాటున కూడ మోసపోకుము. ఆకాశముతో మీ అవినాభావ సంబంధము పటిష్టముగా ఉన్నంత కాలము ఈ భూమండలం మిమ్ము ఏమియును చేయలేదు. మీకు ఏదేని నష్టము వాటిల్లినచో అది మీ చేతల తప్పిదమే గాని, మీ శత్రువుల చేతల వలన కాదు. ఒకవేళ మీ గౌరవ మర్యాదలు భూమండలంపై మంటగలసినను, అల్లాహ్ తాలా మీకు తరగని అసాధారణ గౌరవ మర్యాదలను ఆకాశమునందు నొసంగును. కనుక మీరతనిని విస్మరించకుము. మీరు దు:ఖింప బడుట, మీ అనేక కోరికలు నెరవేరక పోవుట కూడ తప్పనిసరి. అట్టి సమయాలలో నిరాశపడకుము. ఎందుకనగా మీరతని మార్గములో స్థిరత్వముగా ఉన్నారో లేదో తెలుసుకొనుటకు మీ దేవుడు మిమ్ము పరీక్షించి చూచును. ఆకాశము నందు దేవదూతలు మిమ్ము ప్రశంసించ గోరినచో మీరు తన్నులుదిని సంతోషించుము. తిట్లుతిని కృతజ్ఞతలు తెలుపుము. అపజయాలకు గురైనప్పుడు సంబంధమును త్రెంచుకొనకుము. మీరు అల్లాహ్ అంతిమ వర్గీయులు. కనుక ఉన్నత స్థాయికి చేరు సత్కార్యములను మీరు ఆచరించి చూపుము. మీలోని ప్రతి బద్ధకస్తుడు మలిన పదార్థము వలే సంఘము నుండి బయటికి విసిరివేయబడును. పేరాశతో మరణించును. అల్లాహ్‌కు ఎట్టి నష్టమును కల్గించలేదు. మీ ఆరాధ్యుడు నిజముగానే ఉన్నాడని నేను చాలా ఆనందముతో తెల్పుచున్నాను. సర్వము అతని సృష్టియే అయినను, అతనిని ఎన్నుకొనువాడినే అతడు ఎన్నుకొనును. అతని వద్దకు పోవువాని వద్దకే అతడు వచ్చును. అతనిని గౌరవించిన వాడినే అతడు గౌరవించును.

మీ హృదయాలను నిర్మలముగా మార్చుకొని, మీ నాలుకలను, కన్నులను, చెవులను పవిత్రముగా చేసుకొని అతని వైపు పరుగెత్తినచో అతడు మిమ్ము స్వీకరించును. సిద్ధాంతపరంగా అల్లాహ్ తాలా మీ నుండి కోరుకొనునదేమనగా, అల్లాహ్ ఒక్కడే, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త మరియు ఖాతముల్ అన్బియా, అందరి కంటే గొప్పవాడు. అతని తరువాత అతని ప్రతి బింబముతో ముహమ్మదియ్య దుప్పటిని ధరింపజేయబడిన వాడు తప్ప మరొక సందేశహరుడు లేడు. ఎందుకనగా సేవకుడు తన యజమానికి పరుడు కాడు. కొమ్మ చెట్టు నుండి వేరు కాదు. దీని వలన ఖత్మేనబువ్వత్‌కు భంగం వాటిల్లదు. అద్దములో మీరు మీమ్ములను చూచుకున్నప్పుడు ఏ విధముగానైతే మీరు ఇరువురు కాకుండా ఒకరిగానే ఉందురో, అదే విధముగా బాహ్యముగా రెండుగా కనిపించే ఇవి ఒకటి నిజమైతే, మరొకటి నిదర్శనం. అందుకే అల్లాహ్ తాలా మసీహ్ మౌవూద్ విషయంలో కూడ ఈ విధానమునే కోరుకున్నాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన "మసీహ్ మౌవూద్ నా సమాధిలో ఖననం చేయబడును" భవిష్యవాణిలో కూడ ఈ ఆంతర్యమే దాగియున్నది. అనగా నేనే మసీహ్‌ను. ఇందులో ఎలాంటి కపటము లేదు. ఏసుక్రీస్తు మరణించెనని మీరు నిశ్చయముగా తెలుసుకొనుడు. కాశ్మీరులోని కానియార్ (3) వీధిలో అతని సమాధి గలదు. అల్లాహ్ తాలా తన పవిత్ర గ్రంథము నందు అతని మరణ వార్త నిచ్చివున్నాడు. ఒకవేళ ఆ సూక్తి భావం మరొకటైనచో మరి మరియమ్మ కుమారుడైన ఏసు మరణ వార్త పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడ ఉన్నది?. మన వ్యతిరేకులు భావించినట్లుగా ఒకవేళ అతని మరణంను సూచించు సూక్తుల భావం మరొకటైనచో అతని మరణంను గూర్చిన విషయమే పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడా ప్రస్తావించబడ లేదా?. అనగా ఎప్పుడు మరణించును. దేవుడు మన ప్రవక్త మరణ వార్తను ప్రస్తావించినప్పటికి ఏసు మరణ వార్తను పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎక్కడ ప్రస్తావించకపోవడంలోని ఆంతర్యమేమిటి?. ఒకవేళ ఏసు మరణ వార్త ఈ సూక్తిలో ప్రస్తావించబడినదని మీరు తెల్పినచో అనగా **ఫలమ్మ తవఫ్ఫైతని కుంత అంత రఖీబ అలైహిం** (4) అతడు క్రైస్తవులు మార్గభ్రష్టులు కాక ముందే మరణించాడని ఈ సూక్తి సాక్ష్యమిస్తుంది. ఒకవేళ **ఫలమ్మ తవఫ్ఫైతని** కి అర్థం ఏసును సజీవముగా శరీరంతో పాటు ఆకాశంపైకి తీసుకవెళ్లడం అయినచో మరి అలాంటి వ్యక్తి మరణంను గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఎందుకు ప్రస్తావించలేదు. అతడు సజీవముగా ఉన్నాడనే ఆలోచనలు లక్షల మందిని నాశనం చేశాయి. ఈ ప్రకారముగా చూసినచో ప్రజలు అన్యారాధులు, అధార్మికులు కావాలనే ఉద్దేశముతోనే అల్లాహ్ తాలా అతడికి శాశ్వత జీవితాన్ని ప్రసాధించాడని అర్థం. అంటే ఇందులో ప్రజల తప్పిదమేమిలేదు.

## 124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాక! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 25 OCT 2018 Issue No. 43

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## హుదేబియా శాంతి ఒప్పందము:-

ఆ తరువాత మక్కా సేనాధిపతి అబూసుఫ్యాన్ అల్లుడు ఉర్వ హుజూర్ (స) వద్దకు వచ్చి రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అమర్యాదగా ఇలా సంభాషించెను. ఈ చరిత్ర హీనుల బృందమును మీరు వెంట తీసుకొని వచ్చితిరా?. వీరిని ఎట్టి పరిస్థితులలో తమ నగరములోకి ప్రవేశించుటకు మక్కా వారు అనుమతించరు. ఒకరి తరువాత మరొకరు రాయబారులుగా వచ్చిరి. ఏది ఏమైనను ఈ సం॥ మిమ్ములను మేము ప్రదక్షణ చేయనివ్వము. ఇందులో మాకు అవమానము జరుగును. వచ్చే సం॥ వచ్చినచో మీకు మేము అనుమతించెదమని ఆ రాయబారులు సమాచారమిచ్చిరి. కాని వీరు కేవలం ప్రదక్షణ కోసమే వచ్చిరి. కావున వీరిని అడ్డుకోవడం సమంజసం కాదని చుట్టు ప్రక్కల జాతుల వారు మక్కా వారికి సలహా ఇచ్చిరి. అయినను మక్కా వారు మొండివైఖరిని వీడలేదు. అప్పుడు చుట్టు ప్రక్కల జాతుల వారు మక్కా వారితో మీరు శాంతిని కోరు ఉద్ధేశములో లేరు. పీడనమును కోరుకుంటున్నారు. కావున మేము మీకు సహకరించలేమని తెల్పిరి. అప్పుడు మక్కా వారు భయాందోళనకు గురై, మేము ముస్లిములతో ఒక శాంతి ఒప్పందము చేసుకుందుమని అంగీకరించిరి. ఈ విషయము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తెలియగానే వీరు వారి తరువాత మూడవ ఖలీఫాగా ఎన్నికైన హ్రజత్ ఉస్మాన్ (రజి)ను మక్కా వారితో సంభాషించుటకు పంపిరి. హ్రజత్ ఉస్మాన్ (రజి) మక్కా చేరుకొనిరి. మక్కాలో వారికి చాలా పెద్ద సంఖ్యలో బంధువులు ఉన్నందున వారు వారి చుట్టు గుమికూడిరి. వారందరు మీరు ఇప్పుడు ప్రదక్షణలు చేసుకొమ్ము కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చే సం॥ ప్రదక్షిణము చేసుకోవచ్చునని తెల్పిరి. అందుకు హ్రజత్ ఉస్మాన్ (రజి) మా నాయకుడు లేకుండా నేను ప్రదక్షిణలు చేయలేనని సమాధానమిచ్చిరి. మక్కా నాయకులతో వారి సంభాషణ సుదీర్ఘమైనందున కొందరు దురద్ధేశముతో ఉస్మాన్ (రజి) హత్య చేయబడినారను వార్తను వ్యాపింపజేసిరి. ఈ వార్త వ్యాపించుచూ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరెను. వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను ఒక చోట సమావేశపర్చి ఇట్లనిరి. దూత ప్రాణములను అన్ని జాతులవారు కాపాడుదురు. మనము దూతగా పంపిన ఉస్మాన్‌ను మక్కా వారు హత్య చేసినట్లు మీరు విన్నారు. ఇది నిజమైనచో మనము బలవంతముగానైనను మక్కాలో ప్రవేశించెదము. కావున మేము ముందుకు వెళ్లవలసి వచ్చినచో విజయము సాధించి తిరిగివచ్చెదము లేదా ఒక్కొక్కరం మైదానములో హత్యగావింపబడెదమను వాగ్దానము చేయుటకు సిద్ధముగా ఉన్నవారు నాతో ప్రతిజ్ఞ చేయవలెను. అనుచరులు ఈ ప్రకటనను వినగానే 15వందల మంది సందర్శకులు వెంటనే 15 వందల మంది సైనికులుగా మారిపోయిరి. ఒకరిని మరొకరు దాటుచూ మనస్ఫూర్తిగా ముందుకు వెళు ళ్చు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఇతరుల కన్న ముందు ప్రతిజ్ఞ చేయుటకు ప్రయత్నించిరి. ఇస్లాం చరిత్రలో ఈ ప్రతిజ్ఞకు చాలా ప్రాధాన్యత గలదు. ఇది వృక్ష ప్రతిజ్ఞగా పేరుగాంచినది. ఎందుకనగా రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రతిజ్ఞ తీసుకుంటున్న సమయమున ఒక వృక్షము క్రింద కూర్చొని యుండిరి. ఈ ప్రతిజ్ఞలో పాల్గొన్న చివరి వ్యక్తి బ్రతికి ఉన్నన్ని రోజులు ఈ ప్రతిజ్ఞ గురించి చాలా గర్వముగా చెప్పుకునేవారు. 15వందల మందిలో ఒక్కరు కూడ ఆ ప్రతిజ్ఞ చేయుటకు వెనుకాడలేదు. ఆ ప్రతిజ్ఞ ఏమనగా “ ఇస్లాం తరుపున పంపబడిన దూతను శత్రువు హత్య చేసినచో సూర్యాస్తమయం లోపు మేము మక్కాను జయించెదము లేదా అదే సూర్యాస్తమయంలోపు యుద్ధమైదానములో హత్యచేయబడెదము. ” ఈ ప్రతిజ్ఞను ముగించగానే హ్రజత్ ఉస్మాన్ (రజి) తిరిగి వచ్చి, మక్కా వారు ఈసం॥ ఉమ్రాహ్ చేయుటకు అనుమతించడం లేదు కాని వచ్చే సంవత్సరము వారు మనకు అనుమతి ఇచ్చేందుకు సిద్ధమైనారు. ఇందుకు ఒప్పందము కుదుర్చుకొనుటకు వారు ప్రతినిధులను నియమించిరని తెలిపిరి. హ్రజత్ ఉస్మాన్ (రజి) చేరుకున్న కొద్ది సమయం తరువాత సుహైల్ నామము గల మక్కాకు చెందిన ఒక నాయకుడు ఒప్పందము కొరకు హుజూర్ (స) వద్దకు వచ్చెను. అప్పుడు ఒప్పందము ఈ విధముగా వ్రాయబడెను.

## హుదైబియా శాంతి ఒప్పంద నియమములు:-

“ ఈ శాంతి నియమములు అల్లాహ్ నామమున అబ్దుల్లాహ్ కుమారుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం), సుహైల్ ఇబ్నే అమర్ (మక్కా ప్రతినిధి) మధ్య కుదిరినవి. 10 సం॥ల కొరకు యుద్ధము నిలిపివేయబడెను. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో కలవాలని లేదా వారితో ఒప్పందము చేసుకోవాలని కోరువాడు అలా చేసుకోవచ్చును. ఖురైష్ వారితో కలవదలచిన లేదా ఒప్పందము కుదుర్చుకోనదలచిన వాడు అలా చేసుకోవచ్చును. తండ్రి బ్రతికి వున్న చిన్న వయస్కుడైన బాలుడు తన తండ్రి, సంరక్షకుని అనుమతి లేనిదే ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వద్దకు పోయినచో అతన్ని అతని తండ్రి లేదా సంరక్షకుని వద్దకు తిరిగి పంపవలెను. కాని ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) అనుచరులలో ఎవరైన ఖురైష్ వద్దకు వచ్చినచో అతన్ని తిరిగి పంపవలసిన అవసరం లేదు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ సం॥ మక్కాలో ప్రవేశించకుండానే తిరిగి వెళ్ళిపోవుదురు. కాని వచ్చే సం॥ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అనుచరులు మక్కాకు రావచ్చును. మూడు రోజులుండి కాబా ప్రదక్షణలు చేసుకోవచ్చును. ఆ సమయములో ఖురైష్ వారు నగరమునకు బయట గల పర్వతమునకు వెళ్ళిపోవుదురు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) వారి అనుచరులు మక్కా లో ప్రవేశించునప్పుడు ప్రయాణికులు తమ వెంట ఒరలో పెట్టుకునే ఖడ్గము తప్ప ఇతర ఎటువంటి ఆఆయుధాలు ధరించకూడదనే నియమమును పాటించవలెను. ”

(ఇబ్నే హష్షామ్, సంపుటి 2, పుట 180, బుఖారి కితాబుష్షురూత్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz